www.trinetnews.com

# తెలంగాణ ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 18 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు శుక్రవారం ఆగస్టు 28, 2026 పేజీలు:12 వెల.10/-

గూఢచారులు, స్లీపర్ సెల్స్‌తో.. ఎస్-400 వ్యవస్థను గుర్తించేందుకు పాక్ ప్రయత్నాలు



2లో

తెలుగు భాషా ఉద్యమ పితామహుడు

గిడుగు రామమూర్తి



2లో

## రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి రాఖీ శుభాకాంక్షలు



హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం పథకాలు అమలుచేస్తోందని సీఎం వెల్లడించారు.

### సహోదరత్వం అత్యంత గొప్ప బంధం: కేసీఆర్

రాఖీ నేపథ్యంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మానవ సంబంధాలలో సహోదరత్వం అత్యంత గొప్ప బంధం అని పేర్కొన్నారు. అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్ల అనుబంధం అజరామరం అని తెలిపారు. రాఖీ బంధన్ భారత కుటుంబ జీవనంలో ప్రత్యేక సంప్రదాయ వేడుక అని చెప్పారు. ప్రజలంతా సౌభ్రాతృత్వంతో జీవించడంతోనే వసుదైక కుటుంబ భావన పరిఢవిల్లుతుందన్నారు.

## వారంలో తెలంగాణ కేబినెట్ విస్తరణ!

- ఇద్దరు, ముగ్గురు మంత్రులకు ఉద్వాసన
- పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు
- ఖాళీగా ఉన్న రెండు బెర్తులు భర్తీ
- కొండా సురేఖ ఎపిసోడ్‌పై కొనసాగుతున్న సస్పెన్స్
- వరంగల్‌లో పెరుగుతున్న రాజకీయ ఉత్కంఠ
- కేబినెట్ ప్రక్షాళనపై కాంగ్రెస్‌లో చర్చ



హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

కొండా సురేఖ ఫ్యామిలీ ఎపిసోడ్‌పై సస్పెన్స్ కొనసాగుతోంది. కేబినెట్ విస్తరణ, ప్రక్షాళనతోనే ఈ ఎపిసోడ్‌కు ఎండ్‌కార్డ్ వేసే యోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉంది. వారంలో తెలంగాణ కేబినెట్ విస్తరణ జరిగే అవకాశముందని సమాచారం. విస్తరణలో భాగంగా పలువురు మంత్రుల శాఖల మార్పు.. ఇద్దరు, ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాముందని చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

ఇదిలా ఉండగా.. శాఖల మార్పు సంకేతాలతో తమ శాఖలో పూర్తయిన పనులకు రిబ్బన్ కటింగ్ చేసేందుకు మంత్రులు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఈ దఫాలో ఖాళీగా ఉన్న రెండు బెర్తులను భర్తీ చేయడంతో పాటు ప్రస్తుత మంత్రుల శాఖల మార్పునకు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కాగా, వరంగల్‌లో రాజకీయ ఉత్కంఠత కొనసాగుతుంది, వరంగల్ ఈస్ట్, పరకాల నియోజకవర్గాల్లో అనధికార పర్యటనలో పాల్గొంటున్న మంత్రి కొండ సురేఖ.. నో పొలిటికల్ కామెంట్స్ అంటూ ఆమె మీడియాకు దూరంగా ఉంటున్నారు. అదే రీతిలో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు కూడా మౌనం పాటిస్తున్నారు. అయితే, ఒక వైపు ఏం జరుగుతుందోన్న ఆందోళనలో వరంగల్ ఈస్ట్ కొండా క్యాడర్ ఉంటే.. మరో వర్గం సంబరాలు చేసుకుంటున్నారు.

మిగతాది 2లో



2లో

## డీలిమిటేషన్‌పై మోదీకి ఖర్గే లేఖ

- ఆల్‌పార్టీ సమావేశం పెట్టాలని డిమాండ్
- రాష్ట్రాలకు తగినంత సమయం ఇవ్వాలని సూచన
- 543 ఎంపీ సీట్లు మరో 25 ఏళ్లు కొనసాగించాలని ప్రతిపాదన
- రాష్ట్రాల ప్రస్తుత వాటా కొనసాగించాలని డిమాండ్
- 2029 నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి



## రక్షాబంధన్ ఈసారి ప్రత్యేకం.. లక్ష చెట్లకు రాఖీలు కట్టనున్న గ్రామస్థులు..!

- చెట్లకు రాఖీలు కట్టనున్న గ్రామస్థులు
- లక్ష చెట్లకు రాఖీలు కట్టే కార్యక్రమం
- 700 గ్రామాల్లో 'సేవ్ ట్రీ' ప్రచారం
- చెట్ల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయనున్న ప్రజలు
- 3 లక్షల చెట్లకు రాఖీలు కట్టాలని లక్ష్యం
- 24 జిల్లాల్లో నెల రోజుల కార్యక్రమం
- 2004లో ప్రారంభమైన వినూత్న కార్యక్రమం

2లో

## 'ఢిల్లీకి ఒక నీతి.. తెలంగాణకు మరో నీతా'

- పాలిటెక్నిక్ విద్యార్థులపై కేసులా
- రేవంత్ సర్కారుపై హరీశ్‌రావు ఫైర్
- 'విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు'
- రాహుల్ గాంధీ వెంటనే జోక్యం చేసుకోవాలి
- తెలంగాణకు వచ్చి విద్యార్థుల కోసం పోరాడాలి



వరంగల్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

పాలిటెక్నిక్ విద్యార్థులపై రేవంత్ సర్కారు కర్కశంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని మండిపడ్డారు. పాలిటెక్నిక్ విద్యార్థులేమన్నా టెర్రరిస్టులా అని ప్రశ్నించారాయన. తెలంగాణ విద్యార్థుల సమస్యలు రేవంత్‌కు పట్టవాఅని నిలదీశారు హరీష్‌రావు.

మిగతాద్ది 2 లో

2లో



## మహిళలంటే గౌరవం.. ప్రెస్‌మీట్ పెట్టను: అనిరుధ్ రెడ్డి

హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

మహిళలంటే తనకు చాలా గౌరవం, వారిపై తాను ప్రెస్ మీట్లు పెట్టనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై స్పందిస్తూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..



## మైనింగ్ ఏడీ నివాసంలో ఏసీబీ సోదాలు.. భారీగా ఆస్తులు గుర్తింపు

- » మైనింగ్ ఏడీ ఇంటిపై ఏసీబీ దాడులు
- » 12 చోట్ల ఏకకాలంలో సోదాలు
- » భారీగా అక్రమ ఆస్తుల గుర్తింపు
- » 2 అంతస్తుల భవనం, 2 కార్లు
- » రూ.1.50 లక్షల నగదు స్వాధీనం
- » 5 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తింపు
- » ఎఫ్‌డీలు, పోస్టల్ డిపాజిట్ల పరిశీలన

2లో

## ఓయూకు రూ.1,000 కోట్లు ఇస్తామన్నారు



- ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్న రామచందర్‌రావు
- ఏడాది గడిచినా నిధులు మంజూరు కాలేదని విమర్శ
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.15 వేల కోట్లు
- పాలిటెక్నిక్‌ల రద్దును వ్యతిరేకించిన బీజేపీ
- విద్యార్థుల ఉద్యమానికి నైతిక మద్దతు

హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)కి రూ.వెయ్యి కోట్లు ఇస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిధులు ప్రకటించి ఏడాది గడిచినా..

2లో..



## ఆ ఇద్దరి వ్యవహారంపై అంతిమ నిర్ణయం ఏఐసీసీదే: మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిన్నారెడ్డి వ్యవహారంపై ఏఐసీసీ అంతిమ నిర్ణయం తీసుకోనుందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వారిద్దరిపై క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదికను పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు పంపించినట్లు తెలిపారు.



## తెలంగాణకు చెందిన 22 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది: పొంగులేటి

హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

నేపాల్ వరదల పరిస్థితులపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నేపాల్‌లో తెలంగాణకు చెందిన 23 మంది చిక్కుకున్నట్లు గుర్తించామని తెలిపారు. వీరిలో ఆరుగురు రాష్ట్ర వాసులు కాగా, 17 మంది ప్రవాస తెలంగాణ వారని మంత్రి తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ పర్యాటకుడు సురక్షితంగా ఉన్నట్లు తెలిసిందన్నారు. మిగతా 22 మంది ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్లు మంత్రి చెప్పారు. చిక్కుకున్నవారి వివరాలు విదేశాంగశాఖకు పంపించినట్లు పేర్కొన్నారు. కేంద్రం, నేపాల్‌లోని రాయబార కార్యాలయంతో సమన్వయం చేస్తున్నట్లు వెల్లడించారు. ఢిల్లీ, హైదరాబాద్‌లో హెల్ప్‌లైన్, కోఆర్డినేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

## రూ.31 కోట్ల వడ్లు మాయం



- » రెండు రైస్ మిల్లుల్లో గోల్‌మాల్
- » 8,000 టన్నులకు పైగా వడ్లు దారి మళ్లింపు
- » మిల్లర్ వెంకటేశ్వర్లు అరెస్ట్
- » రూ.24 కోట్ల బకాయిలు గుర్తింపు
- » జనగామ మిల్లులో మరో రూ.7 కోట్ల డీఫాల్ట్
- » రూ.6.46 కోట్ల సీఎంఆర్ డీఫాల్ట్
- » మిల్లు నిర్వాహకురాలు సుభాషిణి అరెస్ట్

సీఎంఆర్ పెండింగ్‌పై సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా దృష్టి పెట్టింది. బకాయిలు ఉన్న మిల్లులపై విజిలెన్స్, స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్స్ వరుసగా దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఓ మిల్లర్‌ను నెల రోజుల వ్యవధిలోనే ఇటు యాదాద్రి, అటు జనగామ జిల్లాల్లో పోలీసులు అరెస్ట్ చేశారు. యాదాద్రి జిల్లా భువనగిరి మండలం అనంతారంలోని యాదాద్రి రైస్ మిల్లులో నూనె వెంకటేశ్వర్లు, రామ్మోహన్‌తో పాటు మరికొందరు భాగస్వాములు ఉన్నారు. జులైలో ఆఫీసర్లు నిర్వహించిన తనిఖీల్లో 6,668 టన్నుల వడ్లు కనిపించలేదు.


మిగతాది 2లో



## మణుగూరులో యువకుల మధ్య ఘర్షణ.. ఒకరి మృతి

హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో దారుణం చోటుచేసుకుంది. సుమారు 30-40 మంది యువకులు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో యువకుడికి గాయాలయ్యాయి. పాత కక్షల నేపథ్యంలో ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ఇద్దరు యువకులపై సుమారు 30 మంది దాడి చేయగా, శివ (25) అనే యువకుడు మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## హన్మకొండలో విషాదం..

### పెళ్లికి వెళ్తొస్తుండగా.. బావిలోకి దూసుకెళ్లిన కారు

హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లి గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రయాణికుల కారు అకస్మాత్తుగా అదుపుతప్పి పల్టీలు కొడుతూ నీళ్లు లేని బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏలూరి రాధమ్మ (70) అనే వృద్ధురాలు.. బావిలో కారు టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు.

మిగతాది 2లో

## మైనింగ్ ఏడీ నివాసంలో ఏసీబీ సోదాలు..
## భారీగా ఆస్తులు గుర్తింపు

మొదటిపేజీ తరువాయి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భగనుల శాఖ ఏడీ జయరాజు నివాసాల్లో ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు జరుగుతున్నాయి. హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్, వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట, తాండూరు, సహా 12చోట్ల తనిఖీలు చేపట్టారు. బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్ నగర్‌లోని జయరాజు నివాసంలో.. ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు లావాదేవీలు తదితర వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. సోదాల్లో ఇప్పటివరకు రెండు అంతస్తుల భవనం, రెండు కార్లు, రూ.1.50 లక్షల నగదు, రెండు ద్విచక్రవాహనాలు, జనగాం జిల్లాలో 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టల్ డిపాజిట్లు గుర్తించినట్లు సమాచారం. అయితే సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. సోదాల అనంతరం ఆస్తుల విలువ, స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఇతర వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

## ఓయూకు రూ.1,000 కోట్లు ఇస్తామన్నారు

మొదటిపేజీ తరువాయి
రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు."టీచర్లకు జీతాలు ఇచ్చేందుకు డబ్బులు లేవని స్వయంగా సీఎం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దారిలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్తోంది. విద్యార్థుల విషయంలో మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని చెప్తూనే ఉన్నాం. పాలిటెక్నిక్ కోర్సు కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు. పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లోకి వెళ్లకుండా అడ్డుకోవటం సరికాదు. మీ నిర్ణయం సరైనది అయితే.. మళ్లీ కమిటీ ఎందుకు వేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.15వేల కోట్లకు చేరాయి. యంగ్ ఇండియా స్కూల్స్ అని గొప్పగా చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. పాలిటెక్నిక్ కాలేజీలను రద్దు చేసి.. భూములు స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు. తెలంగాణలో విద్యార్థులు వారి హక్కుల కోసం పోరాడుతున్నారు. ఇది అంతం కాదు.. ఆరంభం మాత్రమే. విద్యార్థులను రాజకీయంగా వాడుకునే కాన్సెప్ట్‌కు మేం వ్యతిరేకం. వారి ఉద్యమంలోకి మేం వెళ్లం.. నైతికంగానే మద్దతు ఇస్తాం" అని రామచందర్‌రావు తెలిపారు

## హన్మకొండలో విషాదం..
### పెళ్లికి వెళ్లొస్తుండగా.. బావిలోకి దూసుకెళ్లిన కారు

మొదటిపేజీ తరువాయి
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని, వీరంతా తిరిగి కారులో తమ స్వగ్రామానికి బయలుదేరిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందినవారిగా గుర్తించారు.
ఈ ప్రమాదంలో కారులో ఉన్న రవీందర్ రెడ్డి, వీరారెడ్డి, కిరణ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై.. తాడు సహాయంతో బావిలోకి దిగి క్షతగాత్రులను బయటకు తీశారు. అనంతరం 108 అంబులెన్స్ ద్వారా వారిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

## రక్షాబంధన్ ఈసారి ప్రత్యేకం..
## లక్ష చెట్లకు రాఖీలు కట్టనున్న గ్రామస్థులు..!

మొదటిపేజీ తరువాయి
తోబుట్టువుల చేతికి రాఖీ కట్టడం చూశాం.. మరి చెట్లకు రాఖీ కట్టడం ఎప్పుడైనా చూశారా ఝార్ఖండ్‌లో ఈసారి రక్షాబంధన్‌కు ఇదే ప్రత్యేకత. అడవులను కాపాడటమే లక్ష్యంగా వేల మంది గ్రామస్థులు శుక్రవారం సుమారు లక్ష చెట్లకు రాఖీలు కట్టేందుకు సిద్ధమయ్యారు. 'సేవ్ ట్రీ' ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని 700 గ్రామాల్లోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నట్లు అధికారులు తెలిపారు. చెట్టుకు రాఖీ కట్టిన ప్రతి ఒక్కరూ దాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయనున్నారు. నెల రోజులపాటు సాగే ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 3 లక్షల చెట్లకు రాఖీలు కట్టాలని అటవీశాఖ లక్ష్యంగా పెట్టుకుంది.
గుమ్లా జిల్లా జోరాడ్‌లో అటవీశాఖ అధికారి సంజీవ్ కుమార్ చెట్టుకు రాఖీ కట్టి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆయన ఆలోచనతోనే 2004లో ధన్‌బాద్ జిల్లాలో ఈ వినూత్న కార్యక్రమం మొదలైంది. ఈ ఆలోచన క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఇప్పటివరకు 12 వేలకు పైగా గ్రామాలు ఈ కార్యక్రమంతో మమేకమయ్యాయి.

## 'ఢిల్లీకి ఒక నీతి..
## తెలంగాణకు మరో నీతా'

మొదటిపేజీ తరువాయి
'విద్యార్థులు వారి భవిష్యత్తు కోసం పోరాటం చేస్తుంటే వాళ్ళ జీవితాలతో ఆడుకుంటున్నారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉండడం మా దౌర్భాగ్యం అంటున్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నావ్. తెలంగాణ విద్యార్థులు నీ కంటికి కనిపించడం లేదా...?, జెన్ జీ అంటూ డిల్లీలో ధర్నాలు చేస్తున్న రాహుల్ గాంధీకి ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు కనిపించడం లేదా?, జెన్ జీ రోడ్డెక్కి పోరాడుతుంటే ఎందుకు స్పందించడం లేదు.
డిల్లీకి ఒకనీతి.. తెలంగాణకు మరో నీతా రాహుల్ గాంధీ. రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి విద్యారుల కోసం పోరాడాలి. డిల్లీ తరహాలో విద్యార్థులు తిరగడబడక ముందే.... డిల్లీ తరహా ఉద్యమాలు జరగక ముందే... రాహుల్ గాంధీ వెంటనే జోక్యం చేసుకోవాలి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు' అని హెచ్చరించారు.

## మహిళలంటే గౌరవం..
## ప్రెస్‌మీట్ పెట్టను:

మొదటిపేజీ తరువాయి



'ఇంట్లో మా అమ్మ తిట్టినా తల వంచుకుంటానే తప్ప ఎదురు మాట్లాడను. మహిళల ఒక్క చుక్క కంటనీరు నేలపై పడ్డా అది సునామీ అయిపోయి మనం అందులో కొట్టుకుపోతామ'ని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ వ్యవహారంపై ఎవరూ మాట్లాడొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కొండా సురేఖ అంశంలో ఎమ్మెల్యేలు నిర్వహించిన ప్రెస్‌మీట్‌కు తనను ఎవరూ ఆహ్వానించలేదని వెల్లడించారు. చిన్నారెడ్డి చాలా సీనియర్ నాయకుడని, ఆయన విషయంలో తానేమి మాట్లాడబోనని అన్నారు.

**ప్రశ్నిస్తూనే ఉంటా**
తన నియోజకవర్గ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు. పెండింగ్ బిల్లుల కోసం అవసరమైతే భట్టి విక్రమార్కతో కొట్లాడుతానని, ఈయకపోతే దీక్షకు దిగుతానని వ్యాఖ్యానించారు. కాగా, కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# రూ.31 కోట్ల వడ్లు మాయం

మొదటిపేజీ తరువాయి
2022-23 యాసంగి టెండర్ బకాయిలతో కలిపి సుమారు రూ.24 కోట్లు సివిల్ సప్లై శాఖకు చెల్లించాల్సి ఉన్నట్లు గుర్తించారు. దీంతో నూనె వెంకటేశ్వర్లు, ఇతర భాగస్వాములకు సంబంధించిన ఆస్తులను సీజ్ చేయించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో భువనగిరి పోలీసులు వెంకటేశ్వర్లును అరెస్ట్ చేశారు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చారు.

**జనగామలో మరో కేసు..**
జనగామ జిల్లా నెల్లుట్లలోని మణికంఠ రైస్ మిల్లులో 11 మంది భాగస్వాములు ఉన్నారు. వీరిలో యాదాద్రి జిల్లాలోని రైస్ మిల్లులో భాగస్వాములుగా ఉన్న నూనె వెంకటేశ్వర్లు, రామ్మోహన్ సైతం ఉన్నారు. ఈ మిల్లుకు సంబంధించి రూ.3.70 కోట్ల బకాయిలతో పాటు 2022-23 ఆక్షన్ ప్యాడీకి సంబంధించిన 1,526 టన్నులు, 2024-25 సీజన్‌కు సంబంధించిన 995 టన్నులకుపైగా వడ్లకు సంబంధించి మొత్తం సుమారు రూ.7 కోట్లు సివిల్ సప్లై శాఖకు చెల్లించాల్సి ఉంది.

మిల్లుకు షోకాజ్ నోటీసులు జారీ చేసినా స్పందన రాకపోవడంతో అధికారులు చర్యలకు దిగారు. జనగామ జిల్లా లింగాలఘణపురం పోలీసులు ఈ నెల 22న యాదాద్రి జిల్లా భువనగిరిలో వెంకటస్వామిని అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం మంగళవారం రిమాండ్‌కు తరలించారు. నూనె వెంకటేశ్వర్లు భాగస్వామిగా ఉన్న రెండు మిల్లుల్లో కలిపి సుమారు రూ.31 కోట్ల విలువైన వడ్లు దారి మళ్లించినట్లు అధికారులు గుర్తించారు.

**రూ.6.46 కోట్ల సీఎంఆర్ డీఫాల్ట్.. మిల్లు నిర్వాహకురాలి అరెస్ట్**
మహబూబాబాద్, వెలుగు: సీఎంఆర్ డీఫాల్ట్ కేసులో ఓ మిల్లు నిర్వాహకురాలిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని భుక్యారాంతండా శివారులోని మహాదేవ ఆగ్రో ఇండస్ట్రీస్ పేరుతో మిల్లు నిర్వహిస్తున్నారు.

ఈ మిల్లులో వరంగల్ విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్, జిల్లా సివిల్‌సప్లై అధికారులు దాడులు చేయగా.. 2023=24 ఖరీఫ్ సీజన్ కు చెందిన రూ. 6.46 కోట్ల విలువైన 1,586.714 టన్నుల వడ్లు మాయమైనట్లు తేలింది. దీంతో మిల్లు నిర్వాహకురాలు సుభాషిణిని అరెస్ట్

## డీలిమిటేషన్‌పై
## మోదీకి ఖర్గే లేఖ

మొదటిపేజీ తరువాయి
నియోజకవర్గాల పునర్విభజనపై పీఎం మోదీకి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. కేంద్రం పార్లమెంట్ స్పెషల్ సెషన్ ఆలోచనలోఉన్నందున డీలిమిటేషన్ పై అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చకు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ప్రతిపాదనలను పరిశీలించడానికి రాజకీయ పార్టీలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు తగినంత సమయం ఇవ్వాలన్నారు.
మల్లికార్జు ఖర్గే రాసిన లేఖలో ఏమన్నారంటే... ఇప్పటికే 2026జూలై 16న డీలిమిటేషన్ పై లేఖ రాశా. వర్షాకాల సమావేశాల్లో ప్రతిష్టంభనకు కేంద్రమే కారణం. డీలిమిటేషన్ పై కాంగ్రెస్ వైఖరి స్పష్టంగా ఉంది. డీలిమిటేషన్ అనేది దేశానికి అత్యంత ముఖ్యమైన అంశం.2026 ఏప్రిల్ 16, 17 తేదీలలో మీరు ప్రయత్నించినట్లుగా మళ్లీ బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించవద్దు. విపక్షాల అభ్యంతరాలపై కేంద్రం నిర్లక్ష్యంగా ఉంటోంది. ప్రస్తుత ఎంపీల సంఖ్య 543ని మరో 25 ఏండ్లు కొనసాగించాలి. లోక్ సభలో రాష్ట్రాల ప్రస్తుత వాటా మరో 25 ఏండ్లు ఉండాలి. 2029లోక్ సభ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి అని లేఖలో తెలిపారు.

## ఆ ఇద్దరి వ్యవహారంపై అంతిమ నిర్ణయం ఏఐసీసీదే: మహేశ్‌కుమార్‌గౌడ్

మొదటిపేజీ తరువాయి
ఏఐసీసీ ప్రకటన వచ్చేంత వరకు ఆ విషయంపై మాట్లాడబోమని స్పష్టం చేశారు. ఏదైనా విషయాన్ని చర్చించేందుకు కొండా మురళి తనతో భేటీ కావొచ్చని, ఇందులో ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. 22ఏ అంశంపై భాజపా, బీఆర్ఎస్‌లు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ విషయంలో తమ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఆయా పార్టీల నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూభారతి చట్టం మంచి ఫలితం ఇస్తోందని వివరించారు.

## వారంలో తెలంగాణ కేబినెట్ విస్తరణ!

మొదటిపేజీ తరువాయి
రెండు రోజులుగా హైదరాబాద్‌లో ఉన్న కొండా మురళి తన ప్రయత్నాలు తాను చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక గత మూడు రోజులుగా ఎక్కడ కనిపించని సుస్మిత పటేల్ హడావుడి లేకుండా సైలెన్స్ మూడ్‌లోకి వెళ్లిపోయారు. మరో వైపు, మాజీ ఓఎస్డీ సుమంత్ జాడ కోసం వరంగల్‌లో కూడా టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనని రాష్ట్రవాప్తంగా ఆసక్తి నెలకొంది.

## చిట్యాల ఫ్లైఓవర్ దసరా నాటికి పూర్తి చేయాలి: మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్-విజయవాడ హైవేపై 17 బ్లాక్ స్పాట్లు ఉన్నచోట ఫ్లైఓవర్లు త్వరలో పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రహదారులపై మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. చిట్యాల ఫ్లైఓవర్ దసరా నాటికి పూర్తి చేయాలన్నారు. మిగతా ఫ్లైఓవర్లు డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రమాదాలు నివారించాలంటే రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని పేర్కొన్నారు. 6o2 లేన్ల రహదారి విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్‌రెడ్డి కలిసినట్లు కోమటిరెడ్డి తెలిపారు.

## తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశం..
## రెండు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు



హైదరాబాద్: ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశంపై కేంద్రం ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 1న కేంద్ర జల సంఘం ఛైర్మన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. తెలంగాణ, మహారాష్ట్ర అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తితో ఈ సమావేశం ఏర్పాటు చేయడానికి కేంద్రం ముందుకొచ్చింది.

## యుద్ధ ట్యాంకులు.. సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివి: రాజ్‌నాథ్ సింగ్



యుద్ధ ట్యాంకులు దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. డ్రోన్లు, క్షిపణుల పాత్ర పెరుగుతున్నప్పటికీ.. భూతల దాడుల్లో యుద్ధ ట్యాంకులు కీలకమని తెలిపారు. అవి శత్రువుల పాలిట సింహస్వప్నంలా నిలుస్తాయని, యుద్ధక్షేత్రంలో సైనికుల మనోధైర్యాన్ని పెంచుతాయని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని 'వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పుర్'లో టీ-సిరీస్ యుద్ధ ట్యాంకుల మరమ్మతుల కోసం రూ.472 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం రాజ్‌నాథ్ ఈమేరకు ప్రసంగించారు.
"అత్యంత శక్తిమంతమైన సైన్యం కలిగిన దేశాల్లో భారత్ ఒకటి. డ్రోన్లు, క్షిపణులు, ఇతర అధునాతన సాంకేతికతలతో యుద్ధం తీరు వేగంగా మారుతోంది. అంతమాత్రాన ట్యాంకులు ప్రాధాన్యం కోల్పోయాయని కాదు. రణరంగంలో ఒకే వ్యవస్థపై ఆధారపడకుండా.. సమష్టి సామర్థ్యం కలిగి ఉండటం అవసరం. డ్రోన్లు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలతోపాటు ఆధునిక ట్యాంకులూ ముఖ్యమే. భూతల దాడుల్లో టీ-72, టీ-90 ట్యాంకులు ఎంతో కీలకం. దేశ సరిహద్దుల్లో అవి ఉక్కు గోడలా నిలుస్తాయి. కొత్తగా ఏర్పాటు చేయనున్న కేంద్రంలో ఏటా 80 ట్యాంకులకు మరమ్మతులు చేయొచ్చు" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## లోక్‌సభ స్థానాలు మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలి.. ప్రధాని మోదీకి ఖర్గే లేఖ



నియోజకవర్గాల పునర్విభజన పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.
2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు.

## గూఢచారులు, స్లీపర్ సెల్స్‌తో.. ఎస్-400 వ్యవస్థను గుర్తించేందుకు పాక్ ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి



పాకిస్థాన్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో ఎస్-400 గగనత రక్షణ వ్యవస్థ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే, ఇందుకు సంబంధించి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా (రిటైర్డ్) కీలక విషయాలు వెల్లడించారు. ఎస్-400 క్షిపణి వ్యవస్థలను గుర్తించడానికి దాయాది దేశం ఎన్నో ప్రయత్నాలు చేసిందని, ఇందుకోసం భారత్‌లో ఉన్న పాక్ గూఢచారులు, స్లీపర్ సెల్స్‌ను యాక్టివేట్ చేసిందని చెప్పారు.వాయుసేనలో సుదీర్ఘ కాలం సేవలందించిన మిశ్రా. ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్టన్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా ఉన్నారు. ఇటీవల ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారత క్షిపణి వ్యవస్థను అతిపెద్ద ముప్పుగా పాక్ భావించిందన్నారు. వాటిని గుర్తించేందుకు దాయాది దేశం అనేక ప్రయత్నాలు చేసిందని, ఇతర దేశాల నుంచి ఉపగ్రహాల సహాయాన్ని కూడా తీసుకుందని చెప్పారు. భారత్‌లో వాటి స్థావరాలను గుర్తించేందుకు స్లీపర్ సెల్స్‌నూ క్రియాశీలం చేసిందన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిర్భత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఆగస్ట్ 28, 2026
www.trinetnews.com

# బీసీల హక్కులపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

హైదరాబాద్,రవీంద్ర భారతి,
ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :

ఒబిసిల ఆశయాలు, హక్కులపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించి, వాటి అమలుకు కృషి చేయాలని సీనియర్ ఐఎఎస్ అధికారి, పుస్తక రచయిత పరికిపండ్ల నరహరి కోరారు. రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం తమకు రావాల్సిన వాటా రావడం లేదని యావత్ భారతదేశంలో ఒబిసిలు చేస్తున్న పోరాటం చిలికిచిలికి గాలివానలా మారకముందే ప్రభుత్వాలు అప్రమత్తం కావాలని సూచించారు. లేనిపక్షంలో ఉద్యమ స్వరూపం మారే ప్రమాదమున్నదన్నారు. జన అధికార సమితి, బిసి టైమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మశాలి సామాజిక వర్గ సర్పంచుల సన్మాన సభ, సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రచించిన 'ఓబిసిల పోరుబాట -2' పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం రవీంద్రభారతిలో నిర్వహించారు. బిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు పుస్తకాన్ని పరిచయం చేయగా, రిటైర్డ్ డిజిపి పూర్ణచందరావు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి ములికుంట్ల సాగర్, మాజీ ఎంఎల్ఎ, కాంగ్రెస్ సీనియర్ నేత ఈరవత్రి అనిల్, చేనేత కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ వెంకట్రామన్, బిసి టైమ్స్ అధ్యక్షులు సూర్యారావు, జన అధికార సమితి అధ్యక్షులు చీరాల నారాయణ, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి కీర్తి నాగార్జున, సభ్యులు పరికిపండ్ల సుమంత్ పరికిపండ్ల రామ్ తిట్ల రమేష్ బాబు, మిట్టపల్లి రాజేంద్రకుమార్, జాగిరి శ్రీకాంత్ , గుణ సాగర్ నేత, మూగల మహేష్ పటేల్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం నరహరి మాట్లాడుతూ పద్మశాలీ వర్గం, ప్రత్యేకించి బిసిలు రాజకీయాల్లో రావాలని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ జరుగుతున్న క్రమంలో చట్టసభల్లో బిసిలకు మూడోవంతు రిజర్వేషన్లు ఇవ్వాలని లేదా గతంలో మాదిరిగా ద్విసభ్య సభ్యత్వం అయినా కల్పించాలని





ప్రభుత్వాలను కోరాలని సూచించారు. భవిష్యత్తులో మంచి రాజకీయ నేతలుగా ఎదిగి, చట్టసభల్లో వెళ్లాలనే కాంక్షతో పద్మశాలీ సర్పంచ్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బిసి సిఎం అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎంతో పోటీతత్వాన్ని తట్టుకొని, గెలిచిన పద్మశాలీ సర్పంచులను సత్కరించుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. జన అధికార సమితి అధ్యక్షురాలు చేరాల నారాయణ మాట్లాడుతూ.. ఐఎఎస్ పరికిపండ్ల నరహరి గత పదేళ్లుగా బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఆయన మార్గదర్శకత్వంలో సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. మాజీ డిజిపి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. బిసిలకు ప్రత్యేక కుల కోడ్ ఇచ్చేవరకు.. మోదీ ప్రభుత్వం జనగణన ఆపాలని నినాదంతో గ్రామస్థాయి నుంచి పోరాడాలని, ఇందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీతో పోరాట స్ఫూర్తితో ప్రభుత్వాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. చిరంజీవులు మాట్లాడుతూ.. దేశంలో 140 కోట్ల జనాభా ఉంటే అందులో 80 కోట్ల మంది ఒబిసిలు ఉన్నారన్నారు. ఒబిసిల స్థితిగతులు, హక్కులపై పూర్తి అవగాహన కల్పిస్తూ ఐఎఎస్ పరికిపండ్ల నరహరి 'ఒబిసిల పోరుబాట -2' పుస్తకం రాయడం అభినందనీయమన్నారు. ఒబిసి వర్గాల్లో మెదలుతున్న ఆలోచనలు, ఆశయాలపై ఒబిసిల పోరుబాట-2 పుస్తకం రాయడం జరిగిందన్నారు. ఇందులో ఒబిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 67శాతానికి పెంచాలని, ఉన్నత విద్యలో, ఉద్యోగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వాలని, శాస్త్రీయ పద్ధతిలో ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు వంటి అంశాలను వివరంగా రాసినట్టు చెప్పారు. బిసిలు తమ లక్ష్యాలను సాధించడం, రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావడం, నాయకత్వాన్ని బలోపేతం చేయడం, సంఘటితంగా ముందుకు సాగడం వంటి అంశాలపై పుస్తకాన్ని రచించినట్టు తెలిపారు. మాజీ ఎంఎల్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు కోడ్ ఇచ్చి కులగణన చేసిందన్నారు. దీంతో ఏ వర్గం జనాభా ఉందో స్పష్టంగా తెలిసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకొన్నదన్నారు. కేంద్రప్రభుత్వం కూడా కులగణన చేసి, బిసిలకిచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. అనంతరం 165 మంది పద్మశాలీ సర్పంచులకు పూలమాలలు, శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, తెలంగాణ విటల్, తొలి వెలుగు రఘు, బీసీ సమాజ్ గౌరవ అధ్యక్షులు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి మణికర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లింగ్ పూర్తి చేయాలి.. సమస్యలు పరిష్కరించి బకాయిలు వసూలు చేయాలి:జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

- ప్రయారిటీ బకాయిదారులపై ప్రత్యేక దృష్టి
- ఒక్కో మేనేజర్‌కు 10 జాబీలు.. మూడు రోజుల్లో పురోగతిపై సమీక్ష
- దీర్ఘకాల బకాయిదారులను అధికారులే వ్యక్తిగతంగా సంప్రదించాలి
- రెవెన్యూ వివాదాల పరిష్కారానికి సర్కిల్ స్థాయిలో కమిటీ
- AI ఆధారిత రెవెన్యూ డ్యాష్‌బోర్డ్‌తో బకాయిల వసూళ్లకు మరింత బలం




హైదరాబాద్ ఆగస్టు 27
జలమండలి పరిధిలో వంద శాతం బిల్లింగ్ పూర్తి చేయడంతో పాటు దీర్ఘకాలిక బకాయిల వసూళ్లు, బిల్లింగ్ వివాదాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జేఎండీ మయాంక్ మిట్టల్ తో కలిసి గురువారం రెవెన్యూ పనితీరుపై ఈడీలు, డైరెక్టర్లు ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.జోన్, సర్కిల్, డివిజన్ వారీగా అన్‌బిల్డ్, అన్‌పెయిడ్ జాబీలు, డిమాండ్, కలెక్షన్ వివరాలను ప్రత్యేక రెవెన్యూ డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిశీలించారు. ఏళ్ల తరబడి బకాయిలు ఉన్నప్పటికీ కొన్ని కనెక్షన్లకు నీటి సరఫరా కొనసాగుతుండటంపై ఎండీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి జాబీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మీటర్, బిల్లింగ్ లేదా ఇతర సమస్యలను పరిష్కరించి బకాయిలను వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే బకాయిలు ఉన్నాయనే కారణంతో విచక్షణారహితంగా కనెక్షన్లు తొలగించడం సరైన పరిష్కారం కాదన్నారు. అధిక డిస్‌కనెక్షన్ల వల్ల డిస్ప్యూట్లు పెరిగి, చివరకు రెవెన్యూ వసూళ్లపైనా ప్రభావం పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల వినియోగదారుడి సమస్యను గుర్తించి, పరిష్కరించి, రావాల్సిన మొత్తాన్ని వసూలు చేయడానికే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.దీర్ఘకాలిక బకాయిల విషయంలో అధికారులే ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవాలని ఆదేశించారు. ఐదేళ్లకు పైగా బకాయి ఉంటే జీఎం, ఏడాదికి పైగా ఉంటే డీజీఎం, ఆరు నెలలకు పైగా ఉంటే సంబంధిత మేనేజర్ స్వయంగా వినియోగదారులను సంప్రదించాలని సూచించారు. బిల్లింగ్, మీటర్ లేదా ఇతర వివాదాలు ఉంటే వాటిని పరిష్కరించి వసూళ్లకు చర్యలు తీసుకోవాలన్నారు.వీటితోపాటు హై ప్రయారిటీ బకాయిదారులను గుర్తించి ఒక్కో మేనేజర్‌కు 10 జాబీల చొప్పున అప్పగించాలని, వాటిని పరిష్కరించిన తర్వాత మరో 10 జాబీలు ఇవ్వాలని సూచించారు. మూడు రోజుల తర్వాత పురోగతిని తిరిగి సమీక్షిస్తామని తెలిపారు. టాప్-10, టాప్-100 బకాయిదారుల జాబితాలను రూపొందించి క్షేత్రస్థాయి సిబ్బందికి అందించి నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు.బల్క్ కనెక్షన్లు, మీటర్లు లేకపోవడం, పాత బిల్లులు తదితర కారణాలతో పెండింగ్‌లో ఉన్న డిస్ప్యూట్ల పరిష్కారానికి సర్కిల్ స్థాయిలో 4--5 మంది అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ వారానికి ఒక రోజు సమావేశమై కనీసం 10--15 డిస్ప్యూట్లను పరిశీలించి పరిష్కరించేలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలన్నారు.అదేవిధంగా డాకెట్ యావరేజ్ బిల్లింగ్‌లో ఉన్న వ్యత్యాసాలను 15 రోజుల పాటు అధ్యయనం చేసి విశ్లేషణాత్మక నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ సమీక్షలను కేవలం బిల్లింగ్, వసూళ్లకే పరిమితం చేయకుండా నీటి సరఫరా, పనుల పురోగతి, సేవా ఫిర్యాదులు, రెవెన్యూ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించాలని సూచించారు. ప్రతి స్థాయిలో అధికారులకు స్పష్టమైన బాధ్యత ఉండాలని, డేటా ఆధారంగా రోజువారీ పనితీరును పర్యవేక్షిస్తూ బిల్లింగ్, డిస్ప్యూట్ల పరిష్కారం, బకాయిల వసూళ్లలో గణనీయమైన పురోగతి సాధించాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు.

## AI డ్యాష్‌బోర్డ్‌తో మరింత సమర్థవంతంగా రెవెన్యూ వసూళ్లు: జేఎండీ మయాంక్ మిట్టల్

అధునాతన కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిజ్ఞానంతో రూపొందిస్తున్న రెవెన్యూ డ్యాష్‌బోర్డ్ ద్వారా బిల్లింగ్, బకాయిలు, కలెక్షన్లు, వివాదాల, హై ప్రయారిటీ జాబీలను వేగంగా గుర్తించేందుకు వీలవుతుందని తెలిపారు. జోన్ నుంచి వ్యక్తిగత జాబీ వరకు అవసరమైన సమాచారాన్ని విశ్లేషించి, ఎక్కడ బిల్లింగ్ పెండింగ్‌లో ఉంది, ఎక్కడ వసూళ్లు తక్కువగా ఉన్నాయి, ఏ కనెక్షన్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలనే అంశాలను గుర్తించేందుకు ఈ డ్యాష్‌బోర్డ్ దోహదపడుతుందన్నారు. తద్వారా అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి, బకాయిల వసూళ్లను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. ఏఐ ఆధారిత ఈ డ్యాష్‌బోర్డ్‌ను రానున్న రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జేఎండీ తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో రీజనల్ డైరెక్టర్లు పంకజ, సామ్రాట్ అశోక్, సంతోష్, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, వాసా సత్యనారాయణ, ప్రభు, రెవెన్యూ డైరెక్టర్ కిరణ్ కుమార్, సీజీఎంలు, జీజీఎంలు, రెవెన్యూ, ఐటీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# శాంతి, సానుకూల ఆలోచనలు, పునరావాసానికి స్వామి వివేకానంద వనం

హైదరాబాద్ ఆగస్టు 27
ఖైదీలలో మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనలు, వ్యక్తిత్వ వికాసం, పునరావాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో చెర్లపల్లి ప్రిజనర్స్ అగ్రికల్చరల్ కాలనీ (ఫ్రాజ)లో తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద వనంను ప్రారంభించారు.హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద జీ స్వామి వివేకానంద వనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జైళ్లు డ కరెక్షనల్ సర్వీసెస్ డీజీ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్, జైళ్ల శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.పచ్చదనం, ప్రశాంతమైన వాతావరణంతో కూడిన స్వామి వివేకానంద వనం ఖైదీలకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన బహిరంగ వాతావరణాన్ని అందిస్తుంది. వనంలో ఖైదీల కోసం యోగా, ధ్యానం, సానుకూల ఆలోచనలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక చేస్తున్నారు. పచ్చని వాతావరణంలో కొంత సమయం ప్రశాంతంగా గడపడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు ప్రతికూల ఆలోచనలను అధిగమించి, ప్రశాంతమైన మరియు నిర్మాణాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవడానికి ఇది సహాయపడుతుంది. ఆత్మపరిశీలన, ధ్యానం, సానుకూల ఆలోచనలు, వ్యక్తిగత పరివర్తనకు ఈ వనం ఒక మంచి వేదికగా నిలవనుంది.ఈ సందర్భంగా స్వామి బోధమయానంద జీ స్వామి వివేకానంద జీవితం, బోధనలు, ముఖ్యంగా ఆయన ప్రబోధించిన బలం, ధైర్యం, ఆత్మవిశ్వాసం, విశ్వ సోదరభావం వంటి విలువలను వివరించారు.ఖైదీలు తమ మనసును ప్రశాంతంగా ఉంచుకుని, సానుకూలంగా ఆలోచిస్తూ, తమలో మంచి మార్పును తీసుకురావడానికి స్వామి వివేకానంద వనం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ వనాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ జైళ్ల శాఖను ఆయన అభినందించారు .ఖైదీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించాలని, సామాజిక భేదాలకు అతీతంగా ఆలోచించాలని, ధైర్యం, ఆత్మవిశ్వాసం, నిజాయితీ, అంతర్గత బలాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నిజమైన మార్పు మనలో నుంచే ప్రారంభమవుతుందని, సానుకూల ఆలోచనలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు, మంచి పనుల ద్వారా ప్రతి ఒక్కరూ మెరుగైన జీవితాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు.ఖైదీలలో విద్య, వృత్తి శిక్షణ, పునరావాసం, ఆధ్యాత్మిక వికాసం, వ్యక్తిత్వ నిర్మాణం కోసం తెలంగాణ జైళ్ల శాఖ చేస్తున్న కృషిని కూడా ఆయన అభినందించారు.ఈ సందర్భంగా డీజీ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద వనం ప్రారంభం ఖైదీలలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించి, వారి జీవితాలను పునర్నిర్మించేందుకు జైళ్ల శాఖ చేస్తున్న కృషిలో భాగమని తెలిపారు. పచ్చదనం, ప్రశాంతమైన వాతావరణంతో కూడిన ఈ వనం ఖైదీలు విశ్రాంతి తీసుకోవడానికి, ఆత్మపరిశీలన చేసుకోవడానికి, ప్రశాంతంగా కొంత సమయం గడపడానికి అనువైన ప్రదేశమని అన్నారు. వనంలో యోగా, ధ్యానం, సానుకూల ఆలోచనలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక చేస్తున్నామని, ఇవి ఖైదీలలో మానసిక ఒత్తిడిని తగ్గించడంతో పాటు ప్రతికూల ఆలోచనలను అధిగమించి, మెరుగైన ఆలోచనా విధానం, ప్రవర్తన, ప్రశాంతమైన మనస్తత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.నైతిక విలువలపై జరిగిన ప్రసంగం అనంతరం స్వామి బోధమయానంద జీ జైలు గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. ఖైదీలు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు ఆత్మవికాసం, సానుకూల ఆలోచనల కోసం పఠన అలవాటును పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వై. రాజేష్, ఐజీ జైళ్లు; ఎన్. మురళీ బాబు, ఐజీ జైళ్లు; డా. డి. శ్రీనివాస్, డీఐజీ జైళ్లు; ఎం. సంపత్, డీఐజీ జైళ్లు; జి. ప్రమోద్, సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, చెర్లపల్లి; ఎన్. శివకుమార్ గౌడ్, సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, చంచల్గూడ; డి. భారత్, సూపరింటెండెంట్, ప్రిజనర్స్ అగ్రికల్చరల్ కాలనీ, చెర్లపల్లి; బి. అమరావతి, డీఎస్పీ జైళ్లు, ఎస్పీడబ్ల్యూ, హైదరాబాద్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పెన్షన్ల దరఖాస్తుల గడువు 30రోజుల పాటు పొడిగించాలి :

- టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్




హైదరాబాద్, కాచిగూడ, ట్రైనెట్.న్యూస్ ఆగస్టు 27 :
తెలంగాణలో చేయూత పథకం కింద పేద వర్గాలకు అందించనున్న కొత్త పెన్షన్ల దరఖాస్తు గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. గురువారం నల్ల కుంటలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. దివ్యాం గులు, చేనేత, గీత కార్మికులు, వితంతు వులు, ఒంటరి మహిళలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోంద ని, ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోంద ని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి అర్హుడికీ సామా జిక భద్రత కల్పిస్తా మని హామీ ఇచ్చిన కాంగ్రె స్ ప్రభుత్వం.. ఇప్పుడు క్షేత్రస్థాయిలో నిరుపేదల దరఖా స్తులను స్వీకరించి, అర్హులైన వారికి కొత్త పెన్షన్లు అందజేయా లని సూచించారు. ఈ విషయాన్ని అధికారులు గమనించి దరఖాస్తుల గడువు పెంచడంతో పాటు కొత్తగా వృద్ధాప్య పెన్షన్లు కూడా మంజూ రు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్హులైన ఓటర్ల ఓట్లను తొలగిస్తే పోరాటం తప్పదు - మర్రి శశిధర్ రెడ్డి గారి హెచ్చరిక



హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27:
ఈరోజు మధ్యాహ్నం సికింద్రాబాద్ లోని హరిహర కళా భవన్ లో వున్న తన కార్యాలయములో, అమీర్ పేట్ డిప్యూటీ కమిషనర్ మరియు సనత్ నగర్ నియోజకవర్గ జు=ా శ్రీమతి సుజాత గారి ఆధ్వర్యంలో SIR-2 పై అఖిలపక్ష సమావేశం జరిగింది.
ఈ సమావేశంలో బీజేపీ తరపున మాజీ మంత్రివర్యులు, చీఫ్‌హిప్ మాజీ ఉపాధ్యక్షులు మరియు బీజేపీ రాష్ట్ర SIR కన్వీనర్ గౌరవనీయులు శ్రీ మర్రి శశిధర్ రెడ్డి గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – ఎన్యుమరేషన్ ఫారాలు అందని ఓటర్లకు నోటీసులు ఇచ్చి, పకడ్బందీగా విచారణ జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ERO గారిని డిమాండ్ చేశారు. ఎవరి ఒత్తిడితోనైనా పక్షపాతంగా వ్యవహరించి, అర్హత కలిగిన ఓటర్ల ఓట్లను తొలగిస్తే పోరాటం తప్పదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అధికార కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# యశ్ రాజ్ సింగ్, మెట్టు దక్షదీప్ శతకాలతో సత్య సి.సి. ఘన విజయం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27:



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్లో భాగంగా సత్య సి.సి., తిరుమల సి.సి. జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సత్య క్రికెట్ క్లబ్ 53 పరుగుల తేడాతో విజయం సాధించింది.
తొలుత బ్యాటింగ్ చేసిన సత్య సి.సి. నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 279 పరుగులు చేసింది. యశ్ రాజ్ సింగ్ 147 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 113 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మెట్టు దక్షదీప్ 120 బంతుల్లో 14 ఫోర్లతో 111 పరుగులు చేశాడు.
అనంతరం 280 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన తిరుమల సి.సి. 45.2 ఓవర్లలో 226 పరుగులకు ఆలౌటైంది. దీంతో సత్య సి.సి. 53 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

# ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం,

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
భట్టి ఇలాకాలో బాధలు పడుతున్న రోగులు, సిబ్బంది కొరతతో కునారిల్లుతున్న దావా ఖానా,పి హెచ్ సి లకు గత మూడేళ్ల నుండి నిధులు కొరత, ఆసుపత్రికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి,సిపిఎం పార్టీ బృందం సర్వే, 30 పడకల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు లేక సిబ్బంది కొరతతో ఆరోగ్య కేంద్రశీ అనారోగ్యంతో కునారిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బాగు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. ఎరుపాలెం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించగా సర్వేలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అనంతరం రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ వైద్యాధికారి ప్రశాంత్ ను కలిసి సిబ్బంది కొరత హాస్పిటల్ లో గల సౌకర్యాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ఎంబిబిఎస్ జనరల్ డాక్టర్ లు 24 గంటలు మూడు షిఫ్టు ల వారీగా డ్యూటీలో విధులు నిర్వహించాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. 31 గ్రామపంచాయతీలు 50వేల పైచిలుకు జనాభా కలిగిన అతి పెద్ద మండలానికి ఒకే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని అన్నారు. ఆంధ్రాకు సరిహద్దు అయిన గ్రామాల నుండి ఆరోగ్య కేంద్రానికి రావాలంటే సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు.

ఐదుగురు డాక్టర్లు పనిచేయాల్సి ఉండగా ఇద్దరు వైద్యులు మాత్రమే సేవలు అందిస్తున్నారని ప్రజా వైద్యం కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మసిస్ట్,లాబ్ టెక్నీషియన్స్,స్టాఫ్ నర్సులు,హెడ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్స్, ఎం ఎల్ హెచ్ పి లు గణనీయంగా సిబ్బంది కొరత ఉందని వీరు కూడా




డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నారన్నారు.మండల వ్యాప్తంగా తొమ్మిది సబ్ సెంటర్లు ఉండగా 9 మంది ఏఎన్ఎం లకు గాను ప్రస్తుతం నలుగురు మాత్రమే పనిచేస్తున్నారు. మండలంలో 9 సెకండ్ ఏఎన్ఎం లను నియమించకపోవడంతో భట్టి ఇలాకాలో రోగులకు సరైన వైద్యం అందక వైద్య సిబ్బంది లేక విజయవాడ ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు సంపాదించిన సగం ధనాన్ని వ్యయం చేస్తున్నారని విమర్శించారు. ఉపముఖ్యమంత్రిగా ఉండి తన నియోజకవర్గం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్లు ఇతర సిబ్బందిని హాస్పటల్ కు కావలసిన పరికరాలను సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో భట్టి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ లేదని విమర్శించారు. సంవత్సరాల తరబడి సిబ్బందిని భర్తీ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేశారని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఇతర ప్రాంతాలకి పంపి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రోగులకు కావాల్సిన మందులను అందించలేకపోతున్నారని ఇన్సులిన్ కూడా అందుబాటులో ఉండటం లేదని ప్రైవేట్ మెడికల్ షాపులపైనే ఆధారపడాల్సి వస్తుందని రోగులు తెలియజేసినట్లు చెప్పారు.

రోగుల వ్యాధుల నిర్ధారణ పరిచే రక్త పరీక్ష పరికరాలు లేబోరేటరీ లేక,ఇక్కడి నుండి రక్త నమూనాల ను జిల్లా ఆసుపత్రి కు పంపిస్తే జిల్లా ఆస్పటల్ నుండి రక్త నమూనాల డేటాను సరైన సమయంలో పంపించకుండా రోగుల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని దుయ్యబట్టారు. దీని వలన రోగులు ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారని ఆవేదన చెందారు.30 పడకల ఆసుపత్రి శిధిలావస్థకు చేరుకున్నాక తాత్కాలికంగా ఆయుష్మాన్ భవనంలోకి మార్చి మండల ప్రజలందరికీ వైద్య సేవలు అందిస్తున్నారని.పాత బిల్డింగ్ లో ఉన్నా ఇక్యుమెంట్స్ పరికరాలను ఉన్న సిబ్బందికి హ్యాండ్ వర్క్ చేయలేదని, ఆ పరికరాలను ఉపయోగించుకోలేక పోతున్నారని వెంటనే హ్యాండ్ వర్క్ చేసి ఉపయోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.హాస్పిటల్ లో తాత్కాలిక ఖర్చుల నిమిత్తం గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా కోత పెట్టారని,అట్టి ఖర్చులను వైద్యాధికారుల సొంత డబ్బులు పెడుతున్నారని విమర్శించారు.

ఆసుపత్రి చుట్టు పరిశుభ్రత దయానికంగా ఉందనన్నారు. సమస్యల వలయంగా మారిన హాస్పిటలను అనారోగ్యంతో కునారిల్లుతున్న దవాఖానాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బాగు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సర్వే కార్యక్రమంలో వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌరాజు రాములు,షేక్ లలా సాహెబ్,దూదిగం బసవయ్య,నా గులవంచ వెంకట రామయ్య,బేతి శ్రీనివాసరావు,షేక్ మదార్ సాహెబ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అభివృద్ధి పనులా.. ప్రజలకు నరకయాతనా?

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
స్వర్ణ బార్ పక్కన రహదారి దుస్థితికి ఎవరు బాధ్యులు?
“మధిరలోనే ఉన్నారా కౌన్సిలర్ బనావత్ రమణ నాయక్, చైర్‌పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ శామ్యూల్?”
మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో, స్వర్ణ బార్ పక్కన ఉన్న రహదారి పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, 9వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆళ్ల నాగబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
అండర్‌డ్రైనేజీ, ఇతర నిర్మాణ పనుల పేరుతో రహదారులను తవ్వి వదిలేయడంతో ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాము పరిశీలించిన స్వర్ణ బార్ పక్కన ఉన్న రహదారి దుస్థితికి సంబంధించిన ఫోటోలను మీడియాకు విడుదల చేశారు
రెండేళ్లుగా అండర్‌డ్రైనేజీ పనులు... ఇంకా ఎప్పుడు పూర్తవుతాయి
రెండేళ్లుగా అండర్‌డ్రైనేజీ పనులు కొనసాగుతున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు.
పనులు ఎప్పుడు పూర్తవుతాయి? ప్రజలకు ఈ కష్టాల నుంచి ఎప్పుడు విముక్తి కల్పిస్తారు?” అని నిలదీశారు.
కౌన్సిలర్ రమణ నాయక్ గారు.. మీ వార్డులో ప్రజల పరిస్థితి కనిపించడం లేదా?
2వ వార్డు కౌన్సిలర్ రమణ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ శామ్యూల్ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలి. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలి.” అని వారు డిమాండ్ చేశారు.
ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకోలేకపోతే పదవుల్లో ఎందుకు కొనసాగుతున్నారు? చేతకాకపోతే రాజీనామా చేసి వెళ్లిపోవాలి.” అని వారు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.లి
ప్రజలు కిందపడితే.. ప్రాణనష్టం జరిగితే ఎవరిది బాధ్యత?”
మధిర మున్సిపాలిటీలో ఈ నిర్మాణ పనుల కారణంగా ఎక్కడైనా ఎవరైనా కిందపడి ప్రమాదానికి గురైతే, లేదా దురదృష్టవశాత్తు ప్రాణనష్టం జరిగితే దానికి పూర్తి బాధ్యత ఎవరిది?” అని వారు ప్రశ్నించారు.
ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రమాదకరంగా ఉన్న రహదారుల వద్ద వెంటనే రక్షణ చర్యలు చేపట్టి, తవ్విన ప్రాంతాలను సురక్షితంగా ఉంచాలని డిమాండ్ చేశారు.
పనులు పూర్తయ్యే వరకు హౌస్ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వసూళ్లు నిలిపివేయాలి!
అండర్‌డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ కరెంట్ పనులు పూర్తయ్యే వరకు మున్సిపాలిటీలో హౌస్ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వసూళ్లపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు.
“ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా పన్నులు మాత్రం ఎలా వసూలు చేస్తారు?” అని ప్రశ్నించారు.
భట్టి గారు ఏదో చేస్తారు అనుకుంటే.. మధిర ఇలా అవుతుందని అనుకోలేదు!
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు మధిరను అభివృద్ధి చేస్తారని ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. కానీ అభివృద్ధి పనుల పేరుతో ప్రజలు ఇంతకాలం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రావడం బాధాకరం.” అని అన్నారు.
పనుల్లో జాప్యం, నాణ్యత, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.
స్పందించకపోతే భట్టి విక్రమార్క గారి క్యాంపు కార్యాలయం వద్ద నిరసన!”
ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతిలో భట్టి విక్రమార్క గారి క్యాంపు కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తాం.” అని మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, 9వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆళ్ల నాగబాబు మీడియాకు తెలిపారు.
ప్రధాన డిమాండ్లు
2వ వార్డులో స్వర్ణ బార్ పక్కన రహదారిని వెంటనే పునరుద్ధరించాలి.
రెండేళ్లుగా కొనసాగుతున్న అండర్‌డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి.
తవ్విన రహదారుల వద్ద ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి.
అండర్‌గ్రౌండ్ కరెంట్ పనులను పూర్తి చేయాలి.
పనుల జాప్యంపై సమీక్ష నిర్వహించి ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.
ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
బాధ్యత నిర్వర్తించలేని ప్రజాప్రతినిధులు, అధికారులు పదవుల్లో కొనసాగకుండా బాధ్యత వహించాలి.
మాజీ కౌన్సిలర్ ఇక్బాల్
ఆళ్ల నాగబాబు, 9వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జి

# చెట్లే మనకు రక్ష.. రాఖీ కట్టి అల్టిట్యూడ్ విద్యార్థుల అవగాహన

- **సోదరభావంతో పాటు పర్యావరణ పరిరక్షణ : కార్తిక్ రావ్**

**ఎల్కతుర్తి, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటారు. “నాకు నువ్వు రక్ష.. నీకు నేను రక్ష.. మనం ఇద్దరం దేశానికి రక్ష” అనే సందేశాన్ని అందించారు.అనంతరం పాఠశాల ఆవరణలోని చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. చెట్లు స్వచ్ఛమైన గాలి, నీడను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులు తెలిపారు. చెట్లను కాపాడటం



అంటే భవిష్యత్ తరాలను కాపాడటమేనని పేర్కొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ.. రాఖీ పండుగను ప్రకృతి పరిరక్షణతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులు సమాజానికి గొప్ప సందేశాన్ని అందించారని అన్నారు.చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతా భావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో




ప్రిన్సిపల్ మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతితో పాటు ఉపాధ్యాయులు అంబాల లావణ్య, సరిత, ఆశా బేగం, సుమలత, లలిత, మమత, కవిత, గీత, నవ్య, స్వప్న, మౌనిక, రచన, భవాని, రమ్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహంతో వేడుకలు సందడిగా సాగాయి.

# ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే పై భద్రాచలం రంగ నాయకులగుట్ట పై ఉన్నఅంగన్వాడి

- **స్కూల్వద్ద గురువారంజరిగిన వార్డు సభ.**
- **ఓటర్ లిస్టులో నమోదైన తమ ఓటు వివరములు చూసుకుంటున్న వార్డు ప్రజలు.**

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27 భద్రాచలం.**
భద్రాచలం రంగనాయకుల గుట్ట ప్రాంతంలో ఉన్న అంగన్వాడి స్కూల్లో ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వే పై నిర్వహించిన వార్డు సభలో ఆ ప్రాంత ప్రజలు



గురువారం అంగన్వాడి స్కూల్ వద్దకు వచ్చి సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ లిస్టులో నూతనంగా నమోదైన తమ ఓట్లు అక్షర పొరపాట్లు లేకుండా నమోదైనవా లేదా అని నూతన ఓటర్ లిస్టులోతమ వివరములు పరిశీలించుకుంటున్నారు.నూతన ఓటర్ లిస్టులో పేర్లు నమోదు కాని వారు తమకు వచ్చిన నోటీసులను బి ఎల్ ఓలకు చూపిస్తూ ఓటర్ లిస్టులో తమ పేర్లు నమోదు చేయవలసిందిగా సంబంధిత అధికారులను కోరు ఉన్నారు.ఈ సందర్భంగా వార్డు సభలో చేపడుతున్న ా×= ప్రక్రియ, ఓటర్లకు కల్పిస్తున్న అవగాహన, ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన, అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే నిర్ణీత ఫాంల ద్వారా ఈనెల 29వ తేదీ సబ్ కలెక్టర్ ఆఫీస్ ద్వారా సవరణలు చేసుకోవాలని ఈ వార్డు బి ఎల్ ఓ అంగన్వాడి

# రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు



**వెల్దండ,ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
మండల పరిధిలోని చేర్కూర్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, పాఠశాల విద్యార్థులను తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీటు తినిపించారు, ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసలు మాట్లాడుతు తోబుట్టువుల అనురాగానికి,సోదరభావానికి రక్షాబంధన్ పత్రిక అని తెలిపారు,సంప్రదాయాలు మరియు ఒకరికొకరు తోడుగా ఉండాలని భావనను పెంపొందించడానికి ఇలాంటి వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు,కేశమోని జంగయ్య,అల్లే సందీపు, ఉపాధ్యాయురాలు గీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కక్ష సాధింపు రాజకీయాలను సహించం: రజక సంఘం

**రాజకీయ కక్షతోనే అట్రాసిటీ కేసు : రజక సంఘం ఆరోపణ**




**ఎల్కతుర్తి, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రజక కుటుంబంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడాన్ని ఎల్కతుర్తి మండల రజక సంఘం తీవ్రంగా ఖండించింది. గురువారం ఎల్కతుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ, ముప్పు మహేందర్ కుటుంబం రాజకీయంగా ఎదగడాన్ని ఓర్వలేక కొందరు రాజకీయ కక్షతో కేసు పెట్టించారని ఆరోపించారు.మహేందర్ భార్య సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ రాజకీయాల్లో ముందుకు రావడాన్ని జీర్ణించుకోలేక ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.రజక కుటుంబానికి అన్యాయం జరిగితే మండలవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.సమావేశంలో మండల రజక సంఘం అధ్యక్షుడు తంగళ్లపల్లి రాజుకుమార్, ప్రధాన కార్యదర్శి బోనగిరి కుమారస్వామి, కుల పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**వెల్లి విరిసిన సోదర భావం, ఆప్యాయత**
**వెల్దండ,ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27)**




వెల్దండ మండల కేంద్రంలోని అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో ప్రిన్సిపల్ కే జార్జ్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నా చెల్లెలు మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు రాఖీలు కట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆహ్లాదకరమైన ఈ వాతావరణం లో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు సుమారుగా 380 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, పీటర్, ఆనంద్ మరియు ఉపాధ్యాయురాలు రాణి, ప్రేమలత, స్వాతి శశిరేఖ,సాయి ప్రసన్న, శోభ, సంధ్య, సునీత, రూపవతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమరభేరి..

- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం ఆపేది లేదు ......
- టి జి ఇ జె ఎ సి.. జగిత్యాల జిల్లా ......

జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27





జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టి జి ఈ జె ఎ సి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు గార్ల సూచనల మేరకు టి జి ఇ జె ఎ సి జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు గార్ల ఆధ్వర్యం లో ఈరోజు మహాధర్న నిర్వహించడం జరిగింది. ఆ మహాధర్న కార్యక్రమం లో సమస్త జెఏసి నాయకులు సభ్యులు అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని వారి సమస్యలపై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలైన సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయుట, పిఆర్సి అమలు, ఆరు పెండింగ్ డిఏలు విడుదల, పెండింగ్ బిల్లుల విడుదల, ఉద్యోగుల ఆరోగ్య పథకం పటిష్ఠంగా అమలు మరియు శాఖల వారీగా 64 సమస్యల పరిష్కారం వంటి ప్రధాన అంశాల మీద ఈరోజు జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి ఆ మేనిఫెస్టో ని ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయకపోవడం చాలా శోచనీయమని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి కి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ప్రకటించకపోవడం దాని అమలు చేయకపోవడం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందని తెలిపారు. అదే విధంగా ఏ రాష్ట్రంలో కూడా 6 డిఏ లు పెండింగ్లో లేవు కానీ మన రాష్ట్రంలో ఉండడం దురదృష్టకరమైన విషయమని వెంటనే వాటిని ప్రకటించాలని కోరారు. పదివేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉండడం వల్ల పెన్షనర్ అవస్థలు ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉందని వాళ్ళు ప్రభుత్వంలో భాగస్వామ్యమని ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేశారని ఆ సేవను గుర్తించి వెంటనే పదివేల కోట్ల ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయక ఆ మేనిఫెస్టో ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు వారి పెండింగ్ డిమాండ్లను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. తదుపరి జిల్లా కలెక్టర్ గారికి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించారు. ఈ మహా ధర్నా లో టీజీ జెఎసి కో చైర్మన్లు ఎండి. వకీల్, ఊకంటి అమరేందర్ రెడ్డి, బోయినపల్లి ఆనంద రావు, భైరం హరికిరణ్, తుంగూరి సురేష్, హరి అశోక్ కుమార్, కారంబూజ రవీందర్, రవీందర్ రెడ్డి, గవర్దన్, గంగారాజం, అత్తినేని శ్రీనివాస్, యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, శివరామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ రెడ్డి, బోగ రమేష్, రాంచంద్రం, కొలిచాల రవీందర్, వేల్పుల స్వామి, సునవత్ రాజు, ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి, మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, రవీందర్, రవి కుమార్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, హన్మంత రెడ్డి, మధుకర్, సునీత్, హరి ప్రసాద్, రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, గణేష్, రాములు, వంశీధర్ రెడ్డి, సంతోష్, మమత, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, శ్రీలత, దివ్య, రుక్మిణి, పద్మావతి, ముజాహిద్ ఖాన్, ఆనంద్, రాజ్ కుమార్, వెంకట రమణ, రవి, గంగా జమున, సురేఖ, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షురాలు అరుణ, నారాయణ, సతీష్, సృజన, విజయ, భవాని, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనిధి, మధుకర్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాధవరం

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ,డివిజన్ అధ్యక్షులు సెక్రటరీలతో గురువారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా ఎస్. ఐ .ఆర్ కు సంబంధించి ప్రజలకున్న సందేహాలు నివృత్తి చేస్తూ.. ఓట్లు గల్లంతయినవారిని తిరిగి చేర్పే విధంగా చూడాలని ..ఓటు ప్రతి పౌరుని యొక్క ప్రాథమిక హక్కు అని ..వారికి అండుబాటులో ఉండి సరైన దిశా నిర్దేశం చేయాలని సూచించారు.. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పరిపాలనను ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యంగా 22ఏ లో వారి ఆస్తులు చేర్చిన యెడల వారికి ధైర్యం చెప్పి ..వారికి అండగా నిలుస్తూ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకునే విధంగా తగిన సూచనలు చేయాలని ..ఈ నిరంకుశ ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు తెలియ చెప్పాలని.. కేవలం ప్రభుత్వ భూములను చేర్చే నిబంధనలో ప్రజల ప్రైవేట్ ఆస్తిని ఏ విధంగా చేర్చారో.. దబ్బులు ప్రజల నుంచి దండుకునే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కుట్రపూరితంగా తెలిసే ఇదంతా చేసిందనే విషయాన్ని ప్రజలకు తెలియ చెప్పాలని ఆయన అన్నారు.. ప్రజలు ఎంత గందరగోళం పడుతున్నా సరే కనీసం మానవతా దృక్పథంతో కూడా లేకుండా ఇప్పటివరకు ఒక ధైర్యాన్ని ఇచ్చే సాహసం కూడా ప్రభుత్వం చేయలేకపోతుందంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఎంతటి ప్రేమ ఉందో అర్థమవుతుంది.. ఇప్పటికైనా ప్రభుత్వం తెలుసుకుని ఈ 22ఏ నిబంధనలు తొలగించి యథాస్థితికి చేర్చాలని కోరారు ..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు , సబీహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబు రావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగా రావు , డివిజన్ అధ్యక్షులు సెక్రెటరీలు పాల్గొన్నారు..

## పట్టణ ప్రణాళిక కార్యక్రమాలు, ఉత్తమ విధానాలపై అధ్యయనం కోసం HMDAను సందర్శించిన జవీణూ ప్రతినిధుల బృందం

హైదరాబాద్, ఆగస్టు 27,



2026:పట్టణ ప్రణాళిక మరియు అభివృద్ధి రంగంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (ఎచ్ఎండీఏ) అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాలు మరియు ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి అవగాహన పొందేందుకు చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (సీఎండీఏ) ప్రతినిధుల బృందం గురువారం, ఆగస్టు 27, 2026న హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (ఎచ్ఎండీఏ)ని సందర్శించింది.ఈ ప్రతినిధుల బృందంలో ఎస్. వెంకటేష్, ఐఏఎస్, ప్రత్యేక కార్యదర్శి, ఆర్థిక శాఖ, తమిళనాడు ప్రభుత్వం; ఆర్.కె. వేదవతి, సీనియర్ ప్లానర్, మాస్టర్ ప్లాన్ యూనిట్ (ప్రైవ), జవీణూ; సెంథిల్ కుమరన్, అసిస్టెంట్ ప్లానర్, ప్రైవ, జవీణూ ఉన్నారు.సందర్శన సందర్భంగా ప్రతినిధుల బృందం ఎచ్ఎండీఏ అధికారులతో పట్టణ అభివృద్ధి నిబంధనలు, ప్రణాళికా విధానాలకు సంబంధించిన వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ), దెన్సిటీ నియంత్రణ విధానాలు మరియు భవన నిర్మాణ నిబంధనలపై చర్చ జరిగింది.అదేవిధంగా ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ (టిడిఆర్) విధానం, ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్లో టిడిఆర్ జారీ మరియు వినియోగానికి సంబంధించి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన నవరణలు గురించి ప్రతినిధుల బృందం వివరాలను తెలుసుకుంది. టిడిఆర్ కు సంబంధించిన నియంత్రణ వ్యవస్థ, అమలు విధానాలు, ప్రణాళికాబద్ధమైన పట్టణ అభివృద్ధిని సులభతరం చేయడంలో టిడిఆర్ పాత్రపై చర్చలు జరిగాయి.అధ్యయన పర్యటనలో మరో ప్రధాన అంశంగా పట్టణ ప్రణాళిక భవన అనుమతుల ప్రక్రియల డిజిటలైజేషన్ పై ప్రతినిధుల బృందం దృష్టి సారించింది. డీబీపీఏఎస్ పోర్టల్, డ్రాయింగ్ స్క్రూటినీ సిస్టమ్ రికన్సిలియేషన్ ప్రక్రియ పనితీరును పరిశీలించింది. ముఖ్యంగా సెట్బ్యాక్ రాయితీలు టిడిఆర్ వినియోగానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన సమయంలో ఆన్లైన్లో డ్రాయింగ్ స్క్రూటినీ నివేదికలు రూపొందించే విధానాన్ని అధికారులు వివరించారు.ఈ సమావేశంలో శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్, మెట్రోపాలిటన్ కమిషనర్, ఎచ్ఎండీఏ,, శ్రీనివాస్ కోట, ఐఏఎస్, జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (జనరల్) & సెక్రటరీ (ఇన్చార్జ్), ఎచ్ఎండీఏ, సీనియర్ ప్లానింగ్ అధికారులు, డీబీపీఏఎస్ మరియు ఐటీ బృందాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎచ్ఎండీఏ తరఫున కె. విద్యాధర్, డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్; రాజేంద్ర ప్రసాద్ నాయక్, డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్; కె. వికాస్, డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్; ప్రసాద్ రావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్; గోపిక రమ్య, ప్లానింగ్ ఆఫీసర్; శాలిని, ప్లానింగ్ ఆఫీసర్; రాహుల్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్; సురేష్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్; సుధ, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్; రాధాబాయి, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్; శ్రీమతి శిరీష, అసిస్టెంట్ డైరెక్టర్, ఐటీ; ప్రేమ్సేన్ గుప్తా, సీఈఓ; పి. రిషిత్, డీబీపీఏఎస్ టీమ్; మరియు ఉదయ్ రెడ్డి, డీబీపీఏఎస్ టీమ్ పాల్గొన్నారు.సమావేశంలో ఎచ్ఎండీఏ ప్లానింగ్ అధికారులు, డీబీపీఏఎస్ మరియు ఐటీ ప్రతినిధులు ఆయా వ్యవస్థలు, ప్రక్రియలపై సమగ్ర ప్రజెంటేషన్లు ఇచ్చారు. అలాగే అమలు విధానాలను వివరించడంతో పాటు జవీణూ ప్రతినిధుల బృందం లేవనెత్తిన సందేహాలు, ప్రశ్నలకు స్పష్టతనిచ్చారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా రెండు ప్రణాళికా సంస్థల మధ్య జ్ఞానం, అనుభవాల పరస్పర మార్పిడికి అవకాశం లభించింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్లో సమర్థవంతమైన, పారదర్శకమైన పట్టణ అభివృద్ధిని సులభతరం చేయడానికి ఎచ్ఎండీఏ అమలు చేస్తున్న నియంత్రణ, ప్రణాళికా మరియు సాంకేతిక ఆధారిత కార్యక్రమాలపై జవీణూ ప్రతినిధుల బృందానికి విలువైన అవగాహన లభించింది.

### బస్తీ బాట కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

రాష్ట్రవ్యాప్తంగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో విస్తృతంగా బస్తీ బాట కార్యక్రమం నిర్వహణ టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా సంస్థ పరిధిలోని 21 సర్కిళ్లలో బస్తీ బాట కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు మరియు సిబ్బంది ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థకు సంబంధించిన వివిధ నిర్వహణ పనులు చేపట్టారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించడం, ట్రాన్స్ఫార్మర్ల, ఏబీ స్విచ్లు, ఎల్టీ మరియు హెచ్టీ లైన్లను పరిశీలించడం, చెట్ల కొమ్మల కత్తిరింపు, లైన్ క్లియరెన్స్, డీటీఆర్ల నిర్వహణ, యార్డ్ శుభ్రత వంటి పనులను నిర్వహించారు. రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, బస్తీలు, విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టబడింది.ఈ సందర్భంగా అధికారులు వినియోగదారులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు, బిల్లింగ్, నిర్వహణ, ట్రాన్స్ఫార్మర్ సామర్థ్య పెంపు వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కమ్యూనిటీ సభ్యులతో సమావేశమై విద్యుత్ సేవల

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27




జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి, లక్షెట్టిపేట మండలం చందారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఎస్ఐఆర్ పై నిర్వహించిన గ్రామసభలలో ఆయా మండలాల తహసిల్దార్లు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచి, అందులో గుర్తించిన అనామలీస్ ఓటర్ల వివరాలను గ్రామసభలో చదివి వినిపించాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఎ.ఎస్.డి. (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్) ఓటర్లకు సంబంధించి నోటీసులను నిబంధనల ప్రకారం జారీ చేసి, తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధనం రాఖీ మరియు యజ్ఞోపవీత పౌర్ణమి శుభాకాంక్షలు.

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

మన భారతీయ సాంప్రదాయంలో అనేక పండుగలను ఆచరిస్తుంటాము. ఈ పండుగలలో శ్రావణ మాసంలో వచ్చే శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం ముఖ్యంగా వరలక్ష్మి వ్రతం మొదలైన పండుగలను భక్తి ప్ర పత్తులతో నిర్వహించుకోవడం అనాదిగా వస్తున్న మన సనాతన సాంప్రదాయం. శ్రావణ మాసంలో ముఖ్యంగా శ్రావణ పౌర్ణమి నాడు మహిళామూర్తుల రక్షణ కోసం ఆడపడుచుల సౌభాగ్యం కోసం సోదరీమణులు తమ సోదరులకు రక్షాబంధనం కట్టుట సోదరుల శుభాశీస్సులు పొందుట భారతీయ పురాతన సనాతన సాంప్రదాయంగా రాఖీ పౌర్ణమి పండుగ ఏటేటా అత్యధికంగా విస్తరిస్తూ ఉన్నది. మరీ ముఖ్యంగా ఈ పండుగనాడు నూతన యజ్ఞోపవీతం ధరించుట తద్వారా గాయత్రీ మాత శు భాశీస్సులు అందుకొనుట మన భారతీయ సనాతన సాంప్రదాయంలో విశేష ప్రాధాన్యత పొందుతున్నది. ఈసందర్భంగా భారతీయులకు, ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు రాఖీ & యజ్ఞోపవీత (దంజాల) పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామాచర్యులు. రవికుమార్ తెలియజేశారు. సర్వేజనా సుఖినోభవంతు.




# భీమారంలో ముసాయిదా ఓటర్ జాబితా పై గ్రామసభ,





ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

ఎస్ ఐ ఆర్ లో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు భీమారం మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు భీమారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎల్. రజిత అన్నారు, గురువారం రోజున భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు పోలింగ్ బూత్ లలో తొలగించిన ఓటర్లు, ముసాయిదా ఓటర్ జాబితా, నోటీసులు జారి వంటి అంశాలపై చర్చించినట్లు, ముఖ్యంగా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్, డెత్ ఓటర్ల వివరాలను బివిల్వోలు బహిరంగంగా ప్రజలకు చదివి వినిపించినట్లు, ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చిన దరఖాస్తుల వివరాలను గుర్తించి వాటిని పరిశీలించనున్నట్లు , కొత్త ఓటర్ల నమోదుపై మాట్లాడుతూ అక్టోబర్ 1 నాటికి 18 ఏండ్ల వయసు పూర్తయ్యే భారతీయ, పౌరులు, తమ పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేసుకునేందుకు ఫామ్-6, డిక్లరేషన్ ఫామ్, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని, అన్నారు, ఈ కార్యక్రమంలో భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పు మల్ల విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ పోడేటి రవి, రాజ్ కుమార్, కొత్త సత్తిరెడ్డి, బి ఎల్ వో లు, ప్రజలు, పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల నియంత్రణ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27



జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ దిశగా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 49 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో 103 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి కోర్టు ద్వారా 30 మందిని డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంస్థలలో విద్యార్థులచే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి ద్వారా ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించడం, పొగాకు సంబంధిత ఉత్పత్తులను అమ్మడం నిషేధించడం జరిగిందని, ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్, ఐటిఐ, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో నిత్యం మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులను గమనిస్తూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంజాయి తదితర మొక్కల సాగు చేసే వారిని గుర్తించాలని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లను నిత్యం పర్యవేక్షించాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 95 లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో, అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను అందుబాటులో ఉన్న గోశాలకు తరలించాలని, నూతన గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఏ.సీ.పీ.లు మంచిర్యాల, ఆర్ ప్రకాష్, బెల్లంపల్లి, రవికుమార్, జైపూర్, ఆరే వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన టిఆర్ జిఎస్ బృందం..

**•అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని వినతి..**

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య వర్మ మిర్యాలగూడ పట్టణానికి వచ్చిన సందర్భంగా అతనిని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దిరావత్ రవి నాయక్ మరియు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించారు,అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందినటువంటి అర్హులైన వికలాంగులకు మూడు చక్రాల ఎలక్ట్రికల్ వాహనాలతో పాటు వారికి కావలసినటువంటి ఇతర సదుపాయాన్ని కల్పించడంలో గత మూడు సంవత్సరాల నుండి విశేషమైన కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి పేర్కొన్నారు,అలాగే వీరయ్య వర్మ సేవలు తెలంగాణ రాష్ట్ర వికలాంగ ప్రజలకు మరింత అవసరమని రానున్న రోజుల్లో తెలంగాణలోని ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కేంద్రం నుంచి రావాల్సినటువంటి వాటానిధులను సమర్ధవంతంగా రాష్ట్రానికి తీసుకువచ్చి దివ్యాంగ ప్రజలకు అండదండలుగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనునాయక్ మరియు బాలునాయక్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి : కాలసాని సంజయ్ రెడ్డి.

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27




యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి కాలసాని సంజయ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పినపాక మండలం, బయ్యారం క్రాస్‌రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మాట్లాడారు.ఈ సందర్భంగా కాలసాని సంజయ్ రెడ్డి మాట్లాడుతూ దేశం, రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. యువత రాజకీయాలపై అవగాహన కీలక పెంచుకుని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు రావాలని సూచించారు. రాజకీయాల్లో యువతకు మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతను ప్రోత్సహిస్తూ వారికి నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో యువత ముందుండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో యువతను మరింతగా భాగస్వామ్యం చేస్తామని, అంకితభావంతో పనిచేసే యువ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేసి గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.అనంతరం పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు కాలసాని సంజయ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామనాథం, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్,దిశా కమిటీ మండల అధ్యక్షులు మద్దెల సమ్మయ్య, ఉప్పాక ఉప సర్పంచ్ రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, చిట్టిమల్ల సతీష్ చారి, కొండేరు సంపత్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-563 జాతీయ రహదారి పనులతో సూరారం ప్రజలకు ఇక్కట్లు

**•సూరారం గ్రామానికి దారి మూసివేతపై రైతుల ఆవేదన**

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఎన్‌హెచ్-563 జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం స్టీల్ రాడ్లతో మార్గాన్ని మూసివేయడంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సూరారం గ్రామంలో సుమారు 300 గొల్లకుర్మ కుటుంబాలు ఉండగా, వారి వద్ద వేలాది గొర్రెలు, బర్రెలు ఉన్నాయని రైతులు తెలిపారు. పశువులను మేతకు తీసుకెళ్లేందుకు, వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఖాళీ నడకదారి ఎంతో అవసరమని పేర్కొన్నారు.గతంలో అందుబాటులో ఉన్న నడక మార్గాన్ని కూడా మూసివేయడంతో వల్భాపూర్ వైపు తిరిగి కిలోమీటర్‌కు పైగా ప్రయాణించి సూరారం చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. హన్మకొండ నుంచి హుజురాబాద్ వైపు వెళ్లే వారికి సూరారం స్టేజ్‌కు చేరుకునేందుకు ఈ మార్గం ఉపయోగపడేదని తెలిపారు.రహదారి నిర్మాణ పనులు కొన సాగుతున్నప్పటికీ స్థానిక ప్రజలు, రైతులు, పశు పోషకుల రాకపోకలకు కనీసం నడకదారినైనా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.అధికారులు, ఎన్‌హెచ్ సంస్థ ప్రతినిధులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

# ఓటర్లు ఆందోళన చెందవద్దు : తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి.

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27



సర్ ప్రక్రియలో భాగంగా మండలంలోని ఓటర్లు గతంలో నమోదు చేసుకున్న వివరాల ఆధారంగా గత కొన్ని రోజుల క్రితం బిఎల్ఓ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో నమోదైన వివరాల ఆధారంగా గుర్తించబడిన పొరపాట్లను సరిదిద్దుకునే క్రమంలో ఓటర్లకు నోటీసులను ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా మండల వ్యాప్తంగా ఈ రోజు అన్ని పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను పరిశీలించే క్రమంలో భాగంగా పినపాక పంచాయతీలో జరుగుతున్న గ్రామ సభలో పాల్గొని ఓటర్లను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. అన్ని పంచాయతీలలో సర్ ప్రక్రియ కొనసాగుతుందని దీనిపై ఓటర్లు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. మండల వ్యాప్తంగా 38 బూతులకు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 22వ తేదీ వరకు బూతుల వారీగా నిర్ణయించబడిన తేదీన మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత ఓటరు ప్రత్యక్షంగా పాల్గొని గుర్తించబడిన పొరపాట్లకు సరైన ధ్రువపత్రాలను సంబంధిత అధికారికి అందించాలని సూచించారు. ఈ సభలో స్థానిక సర్పంచ్ అలివేలు, బి ఎల్ ఓ ఎం సుగుణ, ఆర్ ఐ శ్యాంసుందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు గారు



మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు జువ్వాడి నర్సింగ్ రావు గారికి మరియు మెట్ పల్లి మున్సిపల్ కమీషనర్ గారికి ఆత్మీయంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను జువ్వాడి భవన్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు గారు మహిళా సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, సౌభాగ్యం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత, సంక్షేమం, గౌరవం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు,కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు...

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27





కీసర గ్రామంలోని స్వయం సహాయక సంఘం గ్రూప్ లలోని మహిళలు సహచరి ల తో కీసర పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు మరియు బి నాగరాజు సబ్-ఇన్స్పెక్టర్, యస్ అనిల్ కుమార్ సబ్- ఇన్స్పెక్టర్, డి జ్ఞానేందర్ రెడ్డి సబ్- ఇన్స్పెక్టర్ మరియు కె శ్రీనివాస్ సబ్-ఇన్స్పెక్టర్ రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని రాఖీ పండుగ శుభాకాంక్షాలు తెలియజేస్తూ రాఖీలు కట్టించుకున్నారు.

# 124 డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్లతో భేటీ అయిన డిసి చాముండేశ్వరి

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27




124 డివిజన్ పరిధిలో సార్ స్పెషల్ ఇంటెన్ సేవ్ రివిజన్ సర్వే కార్యక్రమంలో భాగంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు అందించే విషయమై ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి శ్రీమతి చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు నార్నె శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా డిసి చాముండేశ్వరి గారు మాట్లాడుతూ అన్-మ్యాపింగ్ కేటగిరీల్లో ఉన్న ఓటర్లకు బీఎల్‌వోలు నోటీసులు అందించి, వివరాలను యాప్‌లో నమోదు చేస్తారని అన్నారు. నిర్ణీత తేదీ మరియు సమయంలో ఓటర్లు నిర్ణీత కేంద్రాలలో ఈఆర్వో, ఏఈఆర్వో ఎదుట ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ ద్వారా కూడా వారికి ఇచ్చిన నోటీసులో పేర్కొన్న పత్రాలు అప్లోడ్ చేసే అవకాశం ఉందని తెలియజేశారు. నోటీసు వచ్చినంత మాత్రాన ఓటు తొలగదని, అర్హులైన ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఎలు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఆగస్ట్ 28, 2026
www.trinetnews.com

# మాచర్లలో 42.5 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లకు ప్రణాళికలు



**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో సౌర విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పీఎం --కుసుమ్ పథకం కింద నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 42.5 మెగావాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అడిగొప్పల, నరమాలపాడు, ముటుకూరు, రాయవరం, దుర్గి, కండ్లగుంట, మండాది, వెల్దుర్తి, కొప్పునూరు ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే పల్నాడు పవర్ వెంచర్స్ ఆధ్వర్యంలో 3 మెగావాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. నెహ్రూ నగర్ తండాలో ఎఫ్ఎల్ఎస్ --పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలోనే తొలిసారిగా 3 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ.. పీఎం--కుసుమ్ పథకం ద్వారా రైతులకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సౌరశక్తి ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు పగటిపూట నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు. సౌర విద్యుత్ వినియోగం పెరగడం వల్ల విద్యుత్ భారం తగ్గడంతో పాటు వ్యవసాయ రంగానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. 42.5 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రణాళికలు అమలైతే మాచర్ల నియోజకవర్గంలో భవిష్యత్ విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు రైతులకు పగటిపూట నాణ్యమైన విద్యుత్ అందించేందుకు మరింత అవకాశం ఏర్పడనుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి, పల్నాడు జిల్లా ఎస్ ఈ పి. విజయకుమార్, ఈఈ ఎస్. సింగయ్య, మాచర్ల ఏడీఈ నాగ సురేంద్రబాబు, గురజాల ఏడీఈ ఆనందరావు, ఏఈ సీతారాములు, పల్నాడు పవర్ వెంచర్స్ నిర్వాహకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన చట్టాల జోలికొస్తే సహించే ప్రసక్తే లేదు --- ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలి

- **మండలం మొత్తం యూనిట్‌గా ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి**
- **కుకునూరు మండల 5వ మహాసభలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ**






**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
కుకునూరు మండల కేంద్రంలోని స్థానిక చర్చ్ హాస్టల్ వద్ద అమరజీవులు కుంజా బొజ్జి--సున్నం రాజయ్య నగర్లో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం 5వ మండల మహాసభ గురువారం ఘనంగా నిర్వహించారు. మహాసభకు ముందు ఆదివాసీ గిరిజన సంఘం జెండాను సంఘం మండల కార్యదర్శి పట్ల లక్ష్మయ్య ఆవిష్కరించారు. అనంతరం మహాసభకు శ్యామల లక్ష్మణరావు, కాక ఆనంద్, సరియం హరినాథ్ అధ్యక్షత వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, చట్టాలను పరిరక్షించడంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూములకు రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టంలోని నిబంధనలను నీరుగార్చే ప్రయత్నాలను తిప్పికొట్టాలని అన్నారు. 1/70 చట్టాన్ని తొలగించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 1700 మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో, ఆదివాసీల హక్కులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా పోడు భూములు సాగుచేస్తున్న గిరిజనులకు 2006 జాతీయ అటవీ హక్కుల చట్టం ప్రకారం వ్యక్తిగత పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులను అటవీ శాఖ అధికారులు వేధించడం, పంటలను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గిరిజనులపై దాడులకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. గిరిజన చట్టాల జోలికొస్తే సహించే ప్రసక్తే లేదని, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు తదితర అభివృద్ధి కార్యక్రమాల వల్ల నిర్వాసితులవుతున్న గిరిజన కుటుంబాలకు న్యాయం జరిగేలా మండలం మొత్తాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి ఆర్ఆర్ పరిహారం, పునరావాసం కల్పించాలని, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను కొనసాగిస్తామని కారం భాస్కర్ తెలిపారు. మహాసభ అనంతరం మహాసభ ప్రాంగణం నుంచి ప్రధాన రహదారి మీదుగా మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలి, ఆర్ఓఎఫ్ఆర్ గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పోడు భూములకు పట్టాల కోసం వ్యక్తిగత క్లెయిమ్‌లను మండల తహసీల్దార్ పి.వి. చలపతిరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు కాక ఆనంద్, కార్యదర్శి శ్యామల లక్ష్మణరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై. నాగేంద్రరావు, గిరిజన సంఘం నాయకులు పట్ల లక్ష్మయ్య, ఇరకం నాగేశ్వరరావు, కొండ రవి, కాక కిషోర్, గిగా సీతమ్మ, మిడియం భుదేమ్మ, కొండ్రు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఐ వి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనలో యువతే కీలక పాత్ర వహించాలి





**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపిశాక్స్) సలహాదేశాల మేరకు పి.సి.ఎస్.ఎస్.--టి.ఐ. ఎన్‌జీవో ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఐ వి/ ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షత, చిన్నచూపు చూపకుండా వారిని సమాజంలో భాగస్వాములుగా గౌరవించాలని కోరారు.

పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్ డబ్ల్యూ బి. విజయలక్ష్మి మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ తో పాటు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు (ఎస్ టి ఐ), వాటి నివారణ, కండోమ్ ఉపయోగం, హెచ్ ఐ వి (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) యాక్ట్, 2017, ఎ ర్ టీ మందులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సేవలు మరియు టోల్‌ఫ్రీ నంబర్ 1097 తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్డబ్ల్యూ నరసమ్మ మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ నియంత్రణలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు. హెచ్ ఐ వి పై సరైన అవగాహన కలిగి, అపోహలు మరియు వివక్షను దూరం చేయడంలో యువత ముందుండాలని అన్నారు. అలాగే హెచ్ ఐ వి నివారణ కార్యక్రమాల్లో 95-95-99 లక్ష్యాల ప్రాధాన్యతను వివరించారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ హెచ్ ఐ వి స్థితి గురించి అవగాహన కల్పించడం, హెచ్ ఐ వి పాజిటివ్‌గా గుర్తించబడిన వారిలో 95 శాతం మందికి చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారిలో 99 శాతం మందిలో వైరల్ లోడ్ నియంత్రణ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పేర్కొన్నారు.

యువతలో హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై సరైన అవగాహన పెంపొందించడం ద్వారా కొత్త హెచ్ ఐ వి సంక్రమణలను నివారించడంతో పాటు, హెచ్ ఐ వి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను తగ్గించి, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్డబ్ల్యూ బి. విజయలక్ష్మి, నరసమ్మ, పిఈ నాగవేణి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడిబోయిన చక్రరావు



**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
అల్లూరి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొయ్యూరు మండల సీనియర్ నాయకులు మేడిబోయిన చక్రరావు (చిన్న) నియమితులయ్యారు. ఈ మేరకు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కదుల్లా శ్రీనివాస్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

అదేవిధంగా ఇటీవల అల్లూరి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దివంగత నేత స్వర్గీయ లోకుల గాంధీ ప్రధాన అనుచరుడు అరిమెల రాజును కూడా ఈ సందర్భంగా నియమించారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మేడిబోయిన చక్రరావు, అరిమెల రాజులను కొయ్యూరు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మోర్చా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపరి శివకుమార్, మార్కెట్ యార్డు చైర్మన్ మచ్చల మంగతల్లి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జుర్ర గౌరీపార్వతి, జిల్లా నాయకురాలు బచ్చలి అన్నపూర్ణ, దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డీవీడీ ప్రసాద్, గిరిజన జిల్లా మోర్చా కార్యదర్శి కొర్ర త్రినాథ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కాకరి ఉష, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుచ్చరి లక్ష్మణరావు, మాజీ మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, మండల కార్యదర్శి చిన్ని రాజు, కిసాన్ మోర్చా చింతపల్లి మండల అధ్యక్షులు పాంగి సుబ్బారావు, మురుకుర్తి సతీష్, బొంకు రాము, భాస్కర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతపల్లి లీలావతి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు బూదరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగను అరెస్టు చేసిన జగిత్యాల పోలీసులు...






**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
జగిత్యాల పట్టణంలోని ఇస్లాంపూర కు చెందిన తభుస్సం ఇంట్లో ఈనెల 20వ తేదీన అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి దొంగతనం చేసి నగదు మరియు బంగారం ఎత్తుకెళ్లారని ఆమె ఫిర్యాదు చేసింది..బాధితురాలి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఈరోజు జగిత్యాల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అనుమానాస్పదంగా కరీంనగర్ రోడ్ లో తిరుగుతున్న మొహమ్మద్ షహీద్ అనే వ్యక్తిని విచారించగా దొంగతనానికి తానే పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.. దాంతో అతని అరెస్టు చేసిన పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి నిందితుని నుండి 90 వేల రూపాయల నగదు మరియు 2.5 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకొని వాటిని పంచుల సమక్షంలో సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ తెలియజేశారు..

ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ జీవన్, చంద్రశేఖర్లను అభినందించారు

# సహస్ర దీపాల వెలుగులో శ్రీ కుంకుళ్లమ్మ ఆలయం.



**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి సహస్ర దీపాల వెలుగులతో అద్భుతమైన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.పౌర్ణమి వేడుకల్లో భాగంగా భక్తులు ఆలయ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో దీపాలను వెలిగించి తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ ఆవరణలో ఓంకారం, శంఖు, చక్ర, నామాలు తదితర పలు దివ్య ఆకారాల్లో దీపాలను అమర్చి వెలిగించడంతో ఆలయ ప్రాంగణం దివ్యకాంతులతో కళకళలాడింది.అనంతరం ఆలయ అర్చకులు గర్భగుడిలో కొలువై ఉన్న అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేదమంత్రోచ్చారణల నడుమ మంగళ హారతులు సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో భక్తుల నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సీఎం చంద్రబాబు మొగల్తూరు రాక

**సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే నాయకర్**
**స్థల పరిశీలన ఏర్పాట్లలోని నిమగ్నమైన జిల్లా అధికారులు**

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27**





సెప్టెంబర్ 1న నరసాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో, ఈరోజు ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. మొగల్తూరులోని పలు ప్రదేశాలతో పాటు బహిరంగ సభా ప్రాంగణాలను జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం డిఎస్పి సుధాకర్ రావు తో కలిసి ఆయన స్వయంగా పర్యవేక్షించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

# ఆరంభ లాభాలు ఆవిరి

## మార్కెట్ ముగింపు

SENSEX 77,472.94 -183.15 పాయింట్లు (నష్టం)

NIFTY 50 24,207.75 -126.80 పాయింట్లు (నష్టం)

ఎఫ్ఐఐల కొనుగోళ్లు రూ.502.63 కోట్లు

డిఐఐల కొనుగోళ్లు రూ.6,425.16 కోట్లు

# మార్కెట్లు.. స్వల్ప నష్టం.. ఇన్వెస్టర్లు అప్రమత్తమే!

**టాప్ నష్టాల్లో**

Infosys ఇన్ఫోసిస్ ▼ 1.94%

airtel ఎయిర్‌టెల్ ▼ 1.91%

ఎల్అండ్‌టీ ▼ 1.76%

**టాప్ లాభాల్లో**

kotak Kotak Mahindra Bank కోటక్ మహీంద్రా బ్యాంక్ ▲ 3.53%

వేదాంత గ్రూపు షేర్లకు కొనుగోళ్ల మద్దతు
vedanta transforming for good

బ్రెంట్ ముడి చమురు ధర: OIL 1.16% తగ్గి 87.49 డాలర్లు

స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్: SKYWAYS AIR SERVICES 5 రెట్ల స్పందన

హై-టెక్ ఇంజినీర్స్ IPOకు: HI-TECH ENGINEERS LTD. 50.80 రెట్ల స్పందన

బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.493.79 లక్షల కోట్లు

**MARKET WRAP**

- గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు
- అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్‌పై ఆందోళనలు
- ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగినా, డిఐఐల కొనుగోళ్లతో నష్ట పరిమితం
- బ్యాంకింగ్, ఆటో, మెటల్ రంగాల షేర్లలో చలనం

| సూచీలు | ముగింపు | మార్పు | మార్పు % |
|---|---|---|---|
| SENSEX | 77,472.94 | -183.15 | -0.24% ▼ |
| NIFTY 50 | 24,207.75 | -126.80 | -0.52% ▼ |
| NIFTY BANK | 54,129.80 | -271.35 | -0.50% ▼ |
| NIFTY IT | 36,631.20 | -489.60 | -1.32% ▼ |

- అమెరికా ఆర్థిక డేటా విడుదలపై మార్కెట్ దృష్టి
- బ్యాంకుల త్రైమాసిక ఫలితాలు కీలకం
- చమురు ధరలు, భౌగోళిక ఉద్రిక్తతలపై నిఘా
- రాబోయే IPO\T & కార్పొరేట్ చర్యలపై ఇన్వెస్టర్ల ఫోకస్

## సెప్టెంబర్ 9న ఆపిల్ ఈవెంట్.. మట్నట్ట మట్నదటి ఫోల్డబుల్ ఐఫోన్ లాంచ్



**కుపెర్టినోలో సెప్టెంబర్ 9న ఆపిల్ మెగా ఈవెంట్**
**తొలి ఫోల్డబుల్ ఐఫోన్ ఆవిష్కరణకు సన్నాహాలు**
**పాస్‌పోర్ట్ సైజులో ఉండే ఫోన్.. తెరిస్తే చిన్న ఐప్యాడ్ తరహా స్క్రీన్**
**ఫోల్డబుల్ మార్కెట్‌లో శాంసంగ్‌కు ఆపిల్ పోటీ**
**ఐఫోన్ 18 ప్రో, ప్రో మ్యాక్స్ మోడళ్లకు కూడా లాంచ్**
**వేగవంతమైన చిప్, మెరుగైన బ్యాటరీ, అధునాతన కెమెరా ఫీచర్లు**
**సాధారణ ఐఫోన్ 18, ఐఫోన్ ఎయిర్ మోడళ్ల విడుదల వచ్చే వసంతానికి వాయిదా**
**కొత్త సీఈఓగా జాన్ టెర్నస్ తొలి పెద్ద ఈవెంట్**
**టిమ్ కుక్ స్థానంలో టెర్నస్ బాధ్యతలు**
**ఏఐ, కొత్త ప్రొడక్ట్ కేటగిరీలపై టెర్నస్ ప్రత్యేక దృష్టి**
**కొత్త ఐఫోన్‌లతో పాటు ఆపిల్ వాచ్‌లకు అవకాశం**

ఆపిల్ తన ఏడాదిలో అత్యంత ముఖ్యమైన ప్రొడక్ట్ లాంచ్ ఈవెంట్‌ను సెప్టెంబర్ 9న నిర్వహించనుంది. కాలిఫోర్నియాలోని కుపెర్టినోలో ఉన్న ఆపిల్ హెడ్‌క్వార్టర్స్‌లో ఈ వేడుక జరగనుండగా.. కంపెనీ వెబ్‌సైట్‌లో దీనిని లైవ్‌స్ట్రీమ్ చేయనున్నారు. సర్ప్రైజ్ అండ్ షైన్ అనే ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్‌తో మీడియాకు ఆహ్వానాలు పంపారు.


ఈ ఈవెంట్ ద్వారా ఆపిల్ తన మొట్టమొదటి ఫోల్డబుల్ ఐఫోన్‌ను ప్రపంచానికి పరిచయం చేయనుంది. ఇప్పటివరకు శాంసంగ్ ఆధిపత్యంలో ఉన్న ఫోల్డబుల్ మార్కెట్లోకి ఆపిల్ అడుగుపెడుతుండటం ఫ్యాన్స్ లో ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది. ఐఫోన్ రాకకు దాదాపు 20 ఏళ్లు నిండుతున్న తరుణంలో వస్తున్న ఈ ఫోల్డబుల్ డిజైన్, ఐఫోన్ చరిత్రలోనే అత్యంత పెద్ద మార్పుగా నిలవనుంది. ఇది పాస్‌పోర్ట్ సైజులో ఉండి.. తెరిస్తే చిన్న ఐప్యాడ్ స్క్రీన్ అంత పెద్దదిగా మారుతుంది.

ఫోల్డబుల్ ఫోన్‌తో పాటు హై-ఎండ్ స్మార్ట్‌ఫోన్ ప్రియుల కోసం ఐఫోన్ 18 ప్రో, ప్రో మ్యాక్స్ మోడళ్లను కూడా ఆపిల్ తీసుకురానుంది. వీటిలో మరింత వేగవంతమైన చిప్స్, మెరుగైన బ్యాటరీ లైఫ్, అత్యాధునిక కెమెరా ఫీచర్లు ఉండనున్నాయి. ముఖ్యంగా పెద్ద మోడల్‌లో మెకానికల్ అపర్చర్ వంటి పెద్ద మార్పులు చేశారు. అయితే 2వ తరం ఐఫోన్ ఎయిర్ లేదా సాధారణ ఐఫోన్ 18 మోడళ్లను మాత్రం ఈ సెప్టెంబర్ ఈవెంట్‌లో విడుదల చేయడం లేదు. అమ్మకాలను ఏడాది పొడవునా స్థిరంగా ఉంచేందుకు వీటి విడుదల తేదీలను వచ్చే వసంత కాలానికి మార్చారు.

ఈ ఈవెంట్ ద్వారా జాన్ టెర్నస్ ఆపిల్ కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. గత 15 ఏళ్లుగా కంపెనీని నడిపించిన టిమ్ కుక్ స్థానంలో టెర్నస్ బాధ్యతలు చేపట్టారు. టిమ్ కుక్ సప్లై చైన్ అండ్ సేల్స్ నిపుణుడిగా పేరు తెచ్చుకోగా.. హార్డ్‌వేర్ ఇంజనీరైన టెర్నస్ కొత్త ప్రొడక్ట్ కేటగిరీలు, ఏఐ ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ఫోల్డబుల్ ఐఫోన్ రూపకల్పనలో కూడా కీలక పాత్ర పోషించారు. సెప్టెంబర్ 9న జరిగే ఈ వేడుకలో కొత్త ఐఫోన్‌లతో పాటు ఆపిల్ వాచ్‌లు కూడా వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా స్మార్ట్ హోమ్ హబ్, హోమ్‌పాడ్ మినీ, ఆపిల్ టీవీ, అప్‌గ్రేడ్ చేసిన ఐప్యాడ్ మినీ వంటి గృహోపకరణాలను కూడా ఆపిల్ రాబోయే రోజుల్లో మార్కెట్లోకి తీసుకురానుంది. కొత్త సీఈఓ నాయకత్వంలో ఆపిల్ చేస్తున్న ఈ భారీ ప్రయోగాలు ఎలా విజయవంతం అవుతాయో వేచి చూడాల్సిందే.

# TCS టెక్కీలకు షాక్..

## మిడ్, సీనియర్ లెవెల్స్ వేరియబుల్ పే కోత




టాప్ ఐటీ దిగ్గజం ౹జూ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి మిడ్, సీనియర్ లెవెల్ ఉద్యోగుల వేరియబుల్ పే కోత విధించింది. ఆపరేటింగ్ మార్జిన్లపై ఒత్తిడి, AI రంగంలో భారీ పెట్టుబడుల కారణంగా ఈ క్వార్టర్ లో సగటున 60 నుంచి 70 శాతం మాత్రమే వేరియబుల్ పే అందించినట్లు తెలుస్తోంది. గత రెండు క్వార్టర్లలో ఇది 80 శాతం వరకు ఉండగా.. తాజా నిర్ణయంతో సీనియర్ ఉద్యోగులకు నిరాశ ఎదురైంది.

గతంలో దాదాపు రెండేళ్ల పాటు మిడ్-సీనియర్ లెవెల్ ఉద్యోగులకు కేవలం 20 నుంచి 40 శాతం మాత్రమే వేరియబుల్ పే లభించింది. ఆ పోలికతో చూస్తే ఇది మెరుగ్గానే ఉన్నప్పటికీ.. గత క్వార్టర్‌తో పోలిస్తే మాత్రం 30 నుంచి 35 శాతం వరకు తగ్గిందని ఉద్యోగులు వాపోతున్నారు. గత మూడేళ్లుగా తమకు పూర్తిస్థాయిలో 100 శాతం వేరియబుల్ పే అందడం లేదని పలువురు సీనియర్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయితే.. టీసీఎస్ వర్క్‌ఫోర్స్‌లో అత్యధికంగా ఉండే జూనియర్ బ్యాండ్ ఉద్యోగులకు మాత్రం ఎలాంటి కోత విధించలేదు కంపెనీ. వీరికి ఎప్పట్లాగే 100 శాతం క్వార్టర్లీ బోనస్ అందిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కంపెనీ వార్షిక వేత పెంపును కూడా ప్రారంభించడంతో ఆపరేటింగ్ మార్జిన్లపై తీవ్ర ప్రభావం పడింది. జూన్ క్వార్టర్‌లో ఆపరేటింగ్ మార్జిన్ 24 శాతానికి పడిపోయిందని, వార్షిక ఇంక్రిమెంట్ల కారణంగా మార్జిన్లు 170 బేసిస్ పాయింట్లు తగ్గాయని టీసీఎస్ సీఎఫ్‌వో సమీర్ సేక్సారియా వెల్లడించారు. భవిష్యత్తు కోసం ఏఐ ఆధారిత సామర్థ్యాలను పెంపొందించేందుకే ఈ పెట్టుబడులు పెడుతున్నట్లు స్పష్టం చేశారు. మరో టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కూడా ఇదే క్వార్టర్‌లో వేరియబుల్ పేను 70 శాతానికి కుదించిన సంగతి తెలిసిందే.

> **మిడ్, సీనియర్ ఉద్యోగులకు 60--70% వేరియబుల్ పే మాత్రమే**
> **గత రెండు క్వార్టర్లలో 80% వరకు చెల్లింపు**
> **గత క్వార్టర్‌తో పోలిస్తే 30--35% కోత**
> **జూనియర్ బ్యాండ్ ఉద్యోగులకు మాత్రం 100% బోనస్**
> **జూన్ క్వార్టర్‌లో ౹జూ ఆపరేటింగ్ మార్జిన్ 24%కి తగ్గింపు**
> **వార్షిక ఇంక్రిమెంట్లతో మార్జిన్లపై 170 బేసిస్ పాయింట్ల ప్రభావం**
> **ఏఐ సామర్థ్యాల పెంపు కోసం భారీగా పెట్టుబడులు**
> **వేరియబుల్ పేకు ఆఫీస్ హాజరు కూడా లింక్**
> **85% హాజరు ఉంటేనే పూర్తి వేరియబుల్ పే**
> **75--85% హాజరుకు 75%.. 60--75%కి 50% వేరియబుల్ పే**
> **60% కంటే తక్కువ హాజరైతే వేరియబుల్ పే పూర్తిగా కట్**
> **ఇన్ఫోసిస్ కూడా ఇదే క్వార్టర్‌లో వేరియబుల్ పేను 70%కి తగ్గించింది**

ఇక టీసీఎస్‌లో వేరియబుల్ పే కేవలం పనితీరుపైనే కాకుండా ఆఫీస్ అటెండెన్స్‌కు కూడా లింక్ చేసి ఉంది. మిగతా కంపెనీల మాదిరిగా హైబ్రిడ్ ఆప్షన్లు ఇవ్వకుండా.. టీసీఎస్ 5 రోజుల వర్క్ ఫ్రమ్ ఆఫీస్ నిబంధనను కఠినంగా అమలు చేస్తోంది. ఆఫీస్ హాజరు 60 శాతం కంటే తక్కువ ఉంటే వేరియబుల్ పే పూర్తిగా కట్ అవుతుంది.

పూర్తి వేరియబుల్ పే రావాలంటే ఉద్యోగులు కనీసం 85 శాతం హాజరు ఉండాల్సిందే అని టీసీఎస్ గతంలోనే వెల్లడించింది. హాజరు 75-85 శాతం ఉంటే 75 శాతం వేరియబుల్ పే, 60-75 శాతం ఉంటే కేవలం 50 శాతం మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టారు. ఏఐ టెక్నాలజీల వైపు అడుగులు వేస్తున్న టీసీఎస్ తీసుకుంటున్న ఈ కఠిన నిర్ణయాలు ప్రస్తుతం టెక్ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా మారాయి.

## ఇండియాలో మనిషికోలా న్యాయమా సుభాష్ చంద్ర రుణ సెటిల్మెంట్‌పై మాల్యా సంచలన పోస్ట్


**సుభాష్ చంద్రకు చెందిన రూ.22 వేల కోట్ల అప్పుల సెటిల్‌మెంట్‌పై చర్చ**
**కేవలం రూ.6.50 కోట్లకే సెటిల్ చేసుకునేందుకు చీజూు అనుమతి**
**మెజారిటీ క్రెడిటర్ల ఆమోదంతో రుణ పరిష్కారానికి గ్రీన్‌సిగ్నల్**
**ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ సహా పలు సంస్థల నుంచి అభ్యంతరాలు**
**ఈ వ్యవహారంపై విజయ్ మాల్యా తీవ్ర వ్యాఖ్యలు**
**తనకు చెల్లించాల్సిన రూ.6,203 కోట్లకు బదులుగా రూ.14,100 కోట్లు రికవరీ చేశారని మాల్యా వ్యాఖ్య**
**“భారత్‌లో రుణ పరిష్కార వ్యవస్థ అందరికీ ఒకేలా ఉందా?” అంటూ ప్రశ్న**
**కొందరు రుణగ్రహీతలు తక్కువ మొత్తంతో అప్పులు సెటిల్ చేసుకుంటున్నారని విమర్శ**
**ఈ అంశంపై మీడియా మౌనం వహిస్తోందని మాల్యా వ్యాఖ్యానించారు**



భారతదేశంలో చట్టాలు, న్యాయం ఒక్కొక్కరికీ ఒక్కోలా పనిచేస్తున్నాయా ఈ ప్రశ్న లేవనెత్తింది ఎవరో కాదు కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేత విజయ్ మాల్యా. అవును ప్రస్తుతం ఆయన ట్విట్టర్ వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. తాను చెల్లించాల్సిన రూ. 6వేల 203 కోట్ల అప్పు కంటే అధికంగా రూ.14వేల 100 కోట్లను వసూలు చేశారన్నారు. అంటే అప్పు కంటే డబుల్ పేమెంట్ బ్యాంకులు, ప్రభుత్వం రికవరీ చేసుకున్నాయని మాల్యా పేర్కొన్నారు. అయినప్పటికీ దేశంలో చాలామంది బకాయిదారులు మాత్రం తమ అప్పులను అతి తక్కువ భారాన్ని చెల్లించి సెటిల్ చేసుకుంటున్నారని, ఇదేనా భారతీయ రుణ పరిష్కార వ్యవస్థ అందించే న్యాయం? అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఈ అంశంపై మీడియా కూడా మౌనం వహించడం గమనార్హం అంటూ తన పోస్టులో రాశారు మాల్యా.

వాస్తవానికి జీ మీడియా అధినేత సుభాష్ చంద్ర దివాలా వ్యవహారంలో నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్(చీజూు) ఇచ్చిన సంచలన తీర్పును మాల్యా తన పోస్టులో పరోక్షంగా ప్రస్తావిస్తూ అభినందనలు తెలిపారు. సుభాష్ చంద్రకు సంబంధించిన సుమారు రూ.22 వేల కోట్ల అప్పులను కేవలం రూ.6కోట్ల 50 లక్షలకు సెటిల్ చేసుకోవడానికి ట్రిబ్యునల్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కార్పొరేట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ వంటి సంస్థలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినా, మెజారిటీ క్రెడిటర్ల ఆమోదం పేరుతో కోట్ల అప్పు లక్షల్లో తీరిపోవడంపై మాల్యా తనదైన శైలిలో స్పందించారు.





# సినిమా విజయం అందరికీ పండగే: ‘ఇరుముడి’పై చిరంజీవి రివ్యూ

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది ‘ఇరుముడి’. రవితేజ ప్రధానపాత్రలో నటించిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ హిట్ సినిమాపై రివ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన క్యాప్షన్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా విజయం సాధిస్తే పరిశ్రమలో అందరికీ పండగే అని చెప్పిన చిరు.. “ఈ పరిశ్రమ అందరిది.. ఏ కొందరిదో కాదు. మనం బతకాలి.. ఇతరులనూ బతికించాలి” అని పేర్కొన్నారు.ఇక ‘ఇరుముడి’ చిత్రబృందానికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. “నాకెంతో ఇష్టమైన సోదరుడు రవితేజకు అభినందనలు. సినిమాను మొదటి నుంచి చివరి వరకు పూర్తిగా ఆస్వాదించా. రవితేజ అద్భుతంగా నటించాడు. ఈ సినిమా బాధ్యతను దర్శకుడు శివ నిర్వాణ తన భుజాలపై వేసుకుని గొప్పగా తీర్చిదిద్దారు. సున్నితమైన భావోద్వేగాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది. బాలనటి నక్షత్రకు గొప్ప భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నా. ‘ఇరుముడి’లో భాగమైన నటీనటులకు, టెక్నీషియన్స్‌కు, నిర్మాతలకు ప్రత్యేక అభినందనలు” అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ చిత్ర విజయం అర్థమైనదని పేర్కొన్నారు. చిరు పోస్ట్‌పై రవితేజ స్పందించారు. ‘అన్నయ్యా థాంక్యూ..’ అంటూ హార్ట్ ఎమోజీలను జోడించి కృతజ్ఞతలు చెప్పారు.

**టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా ‘ఇరుముడి’..**

విడుదలైన నాటి నుంచి థియేటర్స్ హౌస్ ఫుల్‌తో కళకళలాడుతుండగా, ఆరో రోజు కూడా అదే జోరు కొనసాగింది. కొన్ని థియేటర్‌లలో ప్రస్తుతం ఉన్న సినిమాను తీసేసి ‘ఇరుముడి’ వేయాలంటూ పలువురు ప్రేక్షకులు ఆందోళన చేస్తున్నారు. మరికొన్ని చోట్ల సీట్లు సరిపోక కుర్చీలు తెచ్చుకుంటున్నారు. కొన్ని హాళ్లలో ఏకంగా భజనలు చేస్తున్నారు. ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ‘దసరా’కు ‘రణబాలి’.. కొత్త రిలీజ్ డేట్ ఇదే




హైదరాబాద్: విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం ‘రణబాలి’ . టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీని సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు గతంలో మేకర్స్ ప్రకటించారు. అనివార్య కారణాలతో విడుదల వాయిదా పడింది.ఈ నేపథ్యంలో గురువారం చిత్ర బృందం కొత్త విడుదల తేదీని ప్రకటించింది. దసరా కానుకగా అక్టోబరు 16న ‘రణబాలి’ని తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఇది 1854 - 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతోన్న సినిమా. విజయ్ ఇందులో ఓ యోధుడి పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి అజయ్ - అతుల్ సంగీతం అందిస్తున్నారు.పెళ్లి తర్వాత విజయ్-రష్మిక జోడీగా నటిస్తున్న సినిమా కావడం, ‘ది మమ్మీ’లో విలన్‌గా చేసిన ఆర్నాల్డ్ ప్రతినాయకుడిగా చేస్తుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇందులోని ‘క్లైమాక్స్’ సినిమాకు ప్రాణమని దర్శకుడు రాహుల్ ఇటీవల పంచుకున్నారు. కేవలం ఆ ఫైట్ కోసమే 16 రోజులు షూటింగ్ చేశారట. అందులోని డ్రామా, విజయ్-ఆర్నాల్డ్ మధ్య ఫైట్ అద్భుతంగా ఉంటుందని చెప్పారు.



# సంస్కృతి పట్ల గౌరవాన్ని దుస్తులతో కొలుస్తారా!

పండగ స్ఫూర్తి అనేది భావోద్వేగాలు, సంప్రదాయాలలో ఉంటుందని.. అంతేగానీ ఒక మహిళ వస్త్రధారణలో ఉండదని అంటోంది బాలీవుడ్ నటి కృతి సనన్. ఇటీవల ఆమె చేసిన రక్షాబంధన్ వాణిజ్య ప్రకటనపై సామాజిక మాధ్యమాల వేదికగా పలువురు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అందులో ఆమె రాఖీ పండగకు ధరించిన దుస్తులపైనా, పెంపుడు జంతువుకు రాఖీ కట్టడం గురించి నెటిజన్ల నుంచి విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో వాటికి గట్టిగా బదులిస్తూ కృతి తాజాగా ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ పెట్టారు.“మహిళలు ఏమి ధరించాలో చెప్పడం మనం ఎప్పుడు ఆపుతాం? ఏళ్ల తరబడి సంప్రదాయ ఫ్యాషన్ ఎంతో అభివృద్ధి చెందుతుంది. కానీ, ఇప్పటికీ ఒక మహిళ తన సంస్కృతి పట్ల చూపించే గౌరవాన్ని కేవలం ఆమె దుస్తులతోనే కొలుస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ఆమె హృదయంలో ఉంటాయి. ఆమె నెక్‌లైన్‌లో కాదు! పండగల స్ఫూర్తి మనం ధరించే దుస్తులలో లేదు. సంప్రదాయాల పట్ల మనం కలిగి ఉండే భావోద్వేగాలు, వాటి అర్థంలో ఉంది. రాఖీ ఒక రక్షణ బంధం. నేనూ, నా సోదరి ఒకరికొకరం రాఖీ కట్టుకుంటాం. సోదరులు ఎలాగైతే ఒకరినొకరు కాపాడుకుంటారో మేమూ అదే స్థాయిలో మమ్మల్ని కాపాడుకోగలం. ఈ వాగ్దానం మాకు, మా కుక్కలకు కూడా వర్తిస్తుంది. ఏదేమైనా అవి మా కుటుంబమే కదా!” అని అందులో రాసుకొచ్చారు.

# ప్రముఖ నటుడు నారాయణ కన్నుమూత




ప్రముఖ నటుడు జీవీ నారాయణ రావు (73) కన్నుమూశారు. ఆయన ఇకలేరనే విషాదకర వార్తను నటి కరాటే కల్యాణి సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. నారాయణ రావు 100కు పైగా చిత్రాల్లో నటించారు. 1976లో కె.బాలచందర్ దర్శకత్వం వహించిన ‘అంతులేని కథ’ చిత్రంతో నటుడిగా పరిచయమైన ఆయన.. తొలి సినిమాకే ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకున్న నారాయణరావు.. రజనీకాంత్, చిరంజీవిలకు మంచి మిత్రుడే. ‘అంతులేని కథ’, ‘ముత్యాల పల్లకి’, ‘అంగడి బొమ్మ’, ‘చిలకమ్మ చెప్పింది’, ‘గ్యాంగ్ లీడర్’, హిట్లర్ వంటి సినిమాల్లో నటించారు. దేవాంతకుడు, ఇంటికో రుద్రమ్మ, యముడికి మొగుడు, పెళ్ళి నీకు శుభం నాకు సినిమాలను నిర్మించారు. నారాయణరావు మృతిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సంతాపం తెలిపింది. నారాయణరావుకు ఒక కుమారుడు, కుమార్తె. ప్రస్తుతం ఇద్దరూ విదేశాల్లో ఉంటున్నారు.కృష్ణాజిల్లా కురుమద్దాలి గ్రామంలో జన్మించిన నారాయణ రావు బాల్యం, విద్యాభ్యాసం గుంతకల్లులో సాగింది. గిడుగు విశాలాక్షి వద్ద భరతనాట్యం, నటరాజ రామకృష్ణ వద్ద కూచిపూడి నృత్యం, ఎ.ఆర్.కృష్ణ వద్ద నటన నేర్చుకున్నారు. చదువుకునే రోజులలో మహమ్మద్ బీన్ తుగ్లక్, ప్రతాపరుద్రీయం, మంచుతెర తదితర నాటకాలలో నటించారు. దివంగత సినిమా నటులు కోట శ్రీనివాసరావు, నూతన ప్రసాద్, దేవదాస్ కనకాల తదితరులు నారాయణరావుకు రంగస్థల మిత్రులు. సినిమాలతో పాటు పలు టి.వి.సీరియళ్లలోనూ నారాయణ రావు నటించారు.

# రంభ ఊర్వశి మేనక... స్టెప్ వేస్తే తెల్లార్లూ వేడుక.. టైటిల్ సాంగ్




హైదరాబాద్: అల్లరి నరేశ్ కథానాయకుడిగా నటిస్తున్న కామెడీ ఫాంటసీ మూవీ ‘రంభ ఊర్వశి మేనక’. సురభి కథానాయిక. చంద్రమోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ సంస్థలు కలిసి రూపొందిస్తున్న ఈ చిత్రానికి రాజేశ్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మాతలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇందులోని టైటిల్‌ను సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. చైతన్ భరద్వాజ్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు సురేశ్ బనిశెట్టి సాహిత్యం అందించారు. అల్లరి నరేశ్‌తో కలిసి రాశీ సింగ్, విష్ణుప్రియ, ప్రిషా సింగ్ చిందులేశారు. ఇక ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, నరేశ్ వీకే, శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు నటిస్తున్నారు.

# సిగరెట్ తో మెదడుకు ముప్పు..
# డిమెన్షియా ప్రమాదం పెరుగుతుందా?



సిగరెట్‌తో మెదడుకూ ముప్పు
జ్ఞాపకశక్తిపై ప్రతికూల ప్రభావం
డిమెన్షియా ప్రమాదం పెరిగే అవకాశం
బీపీ ఉంటే ముప్పు మరింత ఎక్కువ
మధుమేహంతో ప్రమాదం అధికం
ప్రమాద కారకాలు పెరిగే కొద్దీ డిమెన్షియా వయసు తగ్గుతుంది
ధూమపానం మానేస్తే ముప్పు తగ్గుతుంది
ఆరోగ్యకర జీవనశైలి అవసరం

సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులు మాత్రమే కాకుండా మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా ధూమపానం జ్ఞాపకశక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పరిశోధకులు గుర్తించారు. ధూమపానం, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు కలిసి ఉంటే వృద్ధాప్యంలో డిమెన్షియా (మతిమరుపు) వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుందని అధ్యయనం పేర్కొంది.

సిగరెట్ పొగ వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్న విషయం చాలామందికి తెలుసు. అయితే ధూమపానం మెదడు పనితీరుపైనా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. జ్ఞాపకశక్తి తగ్గడం, ఇటీవల జరిగిన విషయాలను



గుర్తుంచుకోలేకపోవడం వంటి సమస్యలు వయసు పెరిగేకొద్దీ ఎక్కువయ్యే అవకాశం ఉంది.

**ప్రమాద కారకాలు పెరిగే కొద్దీ ముప్పు ఎక్కువ**

అమెరికాలో నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. ధూమపానం, అధిక రక్తపోటు, మధుమేహం అనే మూడు ప్రమాద కారకాలు ఏవీ లేని 55 ఏళ్ల వ్యక్తుల్లో డిమెన్షియా లేకుండా ఉండే కాలం సగటున 30 ఏళ్లుగా ఉంది. అంటే 85 ఏళ్ల వయసు వరకు కూడా డిమెన్షియా లేకుండా ఉండే అవకాశం ఎక్కువగా కనిపించింది.

ఇక ఈ మూడు ప్రమాద కారకాల్లో ఒకటి ఉన్నవారిలో డిమెన్షియా లేకుండా ఉండే కాలం సగటున 26 ఏళ్లుగా ఉంది. రెండు ప్రమాద కారకాలు ఉన్నవారిలో ఇది 21 ఏళ్లకు తగ్గింది. మూడు ప్రమాద కారకాలు ఉన్నవారిలో కేవలం 17.5 ఏళ్లుగా నమోదైంది. మొత్తంగా చూస్తే.. ప్రమాద కారకాలు పెరిగే కొద్దీ డిమెన్షియా వచ్చే వయసు కూడా తగ్గుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు.

**జీవనశైలిలో మార్పులతో ముప్పును తగ్గించుకోవచ్చు**

డిమెన్షియా ప్రమాదాన్ని పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, కొన్ని ప్రమాద కారకాలను నియంత్రించడం ద్వారా దాని ముప్పును తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) కూడా ధూమపానం, అధిక రక్తపోటు, మధుమేహం, శారీరక శ్రమ లేకపోవడం వంటి అంశాలను నియంత్రించడం ద్వారా డిమెన్షియా కేసులను గణనీయంగా నివారించవచ్చని సూచిస్తోంది.

మొత్తంగా.. సిగరెట్ తాగడం వల్ల కలిగే నష్టాలు ఊపిరితిత్తులకే పరిమితం కావు. దీర్ఘకాలంలో మెదడు ఆరోగ్యం, జ్ఞాపకశక్తిపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే ధూమపానాన్ని వీలైనంత త్వరగా మానేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# రన్నింగ్ Vs సైక్లింగ్..

## బరువు తగ్గాలంటే ఏది మంచిదో తెలుసా




బరువు తగ్గాలనుకునే చాలా మంది రన్నింగ్, సైక్లింగ్‌లో ఏది మంచిదనే సందేహంలో ఉంటారు. రెండూ ఆరోగ్యానికి మేలు చేసే కార్డియో వ్యాయామాలే అయినప్పటికీ ఏ వ్యాయామం మంచిదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి కార్డియో వ్యాయామాలు చాలా ఉపయోగపడతాయి. వాటిలో రన్నింగ్, సైక్లింగ్ రెండూ ప్రముఖమైనవి. అయితే, ఈ రెండింటిలో ఏది ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తుంది? ఏది బరువు తగ్గడానికి బాగా ఉపయోగపడుతుంది? అనే సందేహం చాలా మందికి ఉంటుంది.

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. రన్నింగ్, సైక్లింగ్ రెండూ మంచి వ్యాయామాలే. అయితే ఏది ఎంచుకోవాలనేది మీ ఆరోగ్యం, వయసు, శరీర బరువు, ఫిట్‌నెస్ లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది.

ఏది ఎక్కువ కేలరీలు కరిగిస్తుంది?

సాధారణంగా ఒకే సమయం పాటు చేస్తే, సైక్లింగ్‌తో పోలిస్తే రన్నింగ్ ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తుంది. ఎందుకంటే పరుగెత్తేటప్పుడు శరీరంలోని దాదాపు అన్ని ప్రధాన కండరాలు పనిచేస్తాయి. అలాగే శరీరాన్ని ముందుకు నెట్టడానికి ఎక్కువ శక్తి అవసరం అవుతుంది.

ఉదాహరణకు, 70 కిలోల బరువు ఉన్న వ్యక్తి 30 నిమిషాలు మితమైన వేగంతో పరుగెత్తితే సుమారు 300 నుంచి 400 కేలరీలు ఖర్చవుతాయి. అదే సమయంలో మితమైన వేగంతో సైక్లింగ్ చేస్తే 220 నుంచి 350 కేలరీలు వరకు ఖర్చవుతాయి. అయితే వేగం, తీవ్రత పెరిగితే ఈ సంఖ్యలు మారవచ్చు.

**మోకాళ్ల నొప్పి ఉంటే ఏది మంచిది?**

పరుగెత్తేటప్పుడు మోకాళ్లు, కీళ్లపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. అందుకే అధిక బరువు ఉన్నవారు, మోకాళ్ల నొప్పి లేదా కీళ్లవాతం ఉన్నవారు, వృద్ధులు సైక్లింగ్‌ను ఎంచుకోవడం మంచిది. ఇది కీళ్లపై తక్కువ ఒత్తిడి కలిగిస్తూ గుండె ఆరోగ్యాన్ని, శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**బరువు తగ్గడానికి ఏది బెస్ట్**

త్వరగా కొవ్వు కరిగించుకోవాలనుకునే వారు, ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని వారు రన్నింగ్ ఎంచుకోవచ్చు. అయితే శరీరంపై తక్కువ ఒత్తిడితో ఎక్కువకాలం వ్యాయామం చేయాలనుకునే వారికి సైక్లింగ్ కూడా మంచి ఎంపిక.

వ్యాయామంతో పాటు ఆహారం కూడా ముఖ్యం

బరువు తగ్గాలంటే వ్యాయామం ఒక్కటే సరిపోదు. సరైన ఆహారం కూడా చాలా అవసరం.

రోజూ తగినంత ప్రొటీన్ తీసుకోవాలి.

చక్కెర, జంక్ ఫుడ్‌ను తగ్గించాలి.

కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలను ఆహారంలో చేర్చాలి.

రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు తాగాలి.

రోజూ 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర అవసరం.

ఎవరికి ఏ వ్యాయామం సరిపోతుంది?

త్వరగా కేలరీలు ఖర్చు చేయాలంటే రన్నింగ్ సరిపోతుంది

మోకాళ్లు లేదా కీళ్ల సమస్యలు ఉంటే సైక్లింగ్ చేయడం మంచిది

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచాలంటే రెండూ మంచివేనని నిపుణులు చెబుతున్నారు.

## ఈ కూరగాయల్లో ఆక్సలేట్లు ఎక్కువ.. కిడ్నీలో రాళ్లున్నవారు జాగ్రత్త

**కొన్ని కూరగాయలను అధికంగా తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరగొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి ఏ కూరగాయలను పరిమితంగా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..**

**ఈ కూరగాయల్లో ఆక్సలేట్లు ఎక్కువ.. కిడ్నీలో రాళ్లున్నవారు జాగ్రత్త**

మూత్రపిండాల్లో అనేక కారణాల వల్ల రాళ్లు ఏర్పడవచ్చు. శరీరంలో నీరు తగ్గడం, అధిక ఉప్పు తీసుకోవడం, ఆక్సలేట్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వంటి అంశాలు కిడ్నీలో రాళ్లు ఏర్పడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. అయితే, కొన్ని కూరగాయలను అధికంగా తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరగొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

రాళ్లు ఏర్పడటానికి కారణమయ్యే కూరగాయలు:

పాలకూర: ఇందులో ఆక్సలేట్లు అత్యధికంగా ఉంటాయి. ఇది కిడ్నీలో కాల్షియం ఆక్సలేట్ రాళ్లకు దారితీస్తుంది.

టమోటాలు: ముఖ్యంగా టమోటా గింజలలో కాల్షియం, ఆక్సలేట్లు ఉంటాయి

బీట్‌రూట్: బీట్‌రూట్‌లో కూడా ఆక్సలేట్ స్థాయిలు ఎక్కువ.

చిలగడదుంపలు: వీటిని ఎక్కువగా తింటే రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది.

బెండకాయ : బెండకాయలో ఆక్సలేట్లు ఉంటాయి.

ఈ కూరగాయలను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు, కానీ పరిమితంగా తీసుకోవాలి.తగినన్ని నీళ్లు తాగడం వల్ల రాళ్లు ఏర్పడే ప్రమాదం తగ్గుతుంది. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిపుణులైన వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

రాళ్లను నివారించడానికి ఏమి చేయాలి?

మూత్రపిండాల్లో రాళ్లను నివారించడానికి, తగినంత నీరు తాగడం అత్యంత ముఖ్యమైన విషయాలలో ఒకటి. అంతేకాకుండా, అధికంగా ఉప్పు తీసుకోవడం కూడా మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. అందువల్ల, మీ ఆహారంలో ఉప్పు పరిమాణంపై శ్రద్ధ పెట్టడం, పుష్కలంగా నీరు త్రాగడం చాలా ముఖ్యం.

# రోజుకు రెండు రొట్టెలే తింటున్నా
# బరువు పెరుగుతున్నారా?
## అసలు కారణం ఇదే కావచ్చు!



**బరువు తగ్గాలంటే తక్కువగా తినడమే మార్గమని చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా రోజుకు రెండు రొట్టెలు మాత్రమే తింటున్నా బరువు పెరుగుతుంటే.. రొట్టెలే కారణమని అనుకుంటారు.**

బరువు తగ్గాలంటే తక్కువగా తినడమే మార్గమని చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా రోజుకు రెండు రొట్టెలు మాత్రమే తింటున్నా బరువు పెరుగుతుంటే.. రొట్టెలే కారణమని అనుకుంటారు. అయితే ఇది పూర్తిగా నిజం కాదు. మనం రోజంతా తీసుకునే ఆహారం, శారీరక శ్రమ, నిద్ర, ఒత్తిడి వంటి అనేక అంశాలు శరీర బరువుపై ప్రభావం చూపుతాయి. అందుకే కేవలం రొట్టెల సంఖ్యను తగ్గించడం మాత్రమే కాకుండా.. రోజంతా మన ఆహారపు అలవాట్లు, జీవనశైలిని కూడా గమనించడం చాలా ముఖ్యం.

రొట్టెలు తగ్గిస్తే సరిపోదు

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. బరువు పెరగడం అనేది కేవలం ఎన్ని రొట్టెలు తింటున్నారనే విషయంపై ఆధారపడి ఉండదు. మిగతా ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండే పదార్థాలు, స్వీట్లు, ప్యాకెట్ స్నాక్స్, ఫాస్ట్‌ఫుడ్ వంటివి ఎక్కువగా తీసుకుంటే.. రొట్టెలు తక్కువగా తిన్నా బరువు పెరగవచ్చు. ముఖ్యంగా అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాల్లో కేలరీలు ఎక్కువగా ఉండటంతో పాటు ఫైబర్, ప్రొటీన్ వంటి పోషకాలు తక్కువగా ఉంటాయి. వీటిని తిన్న తర్వాత ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఉండకపోవడంతో.. మళ్లీ మళ్లీ తినాలనిపించవచ్చు.

ఆహారంలో దాగి ఉన్న చక్కెర కూడా కారణమే

మీరు భోజనంలో రెండు రొట్టెలు మాత్రమే తిన్నా.. రోజంతా టీ, కాఫీ, స్వీట్లు, శీతల పానీయాలు లేదా ఇతర తీపి పానీయాలు ఎక్కువగా తీసుకుంటే కేలరీలు గణనీయంగా పెరుగుతాయి. ముఖ్యంగా చక్కెర కలిగిన పానీయాలు ఎక్కువ కేలరీలను శరీరంలోకి చేరుస్తాయి. కాబట్టి బరువు ఎందుకు పెరుగుతున్నారో తెలుసుకోవాలంటే.. కేవలం రొట్టెలను మాత్రమే లెక్కించకుండా రోజంతా ఏం తింటున్నారు, ఏం తాగుతున్నారు, ఎంత పరిమాణంలో తీసుకుంటున్నారో గమనించాలి.

రోజంతా కూర్చోవడం కూడా ..

ఉద్యోగం లేదా ఇతర పనుల కారణంగా ఎక్కువసేపు కూర్చునే అలవాటు ఉంటే.. శారీరక శ్రమ తగ్గిపోతుంది. పని పూర్తయ్యాక కూడా టీవీ, మొబైల్ లేదా కంప్యూటర్ ముందు ఎక్కువసేపు కూర్చుంటే రోజువారీ కదలికలు మరింత తగ్గుతాయి. రోజుకు రెండు రొట్టెలు మాత్రమే తింటున్నా బరువు పెరుగుతున్నారంటే.. రోజంతా తీసుకునే ఆహారం, తీపి పానీయాలు, శారీరక శ్రమ, నిద్ర, ఒత్తిడి, ఆరోగ్య పరిస్థితులు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. బరువు తగ్గడానికి తక్కువగా తినడం ఒక్కటే పరిష్కారం కాదు. సమతుల్య ఆహారం, క్రమం తప్పని శారీరక శ్రమ, మంచి నిద్ర, ఒత్తిడి నియంత్రణతో కూడిన ఆరోగ్యకరమైన జీవనశైలి ఎక్కువకాలం పాటించడం ముఖ్యం.



## కర్కాటకంలో కుజ-గురు కలయిక: ఈ రాశుల వారికి తిరుగే లేదు.. ఊహించని విధంగా డబ్బు వర్షం !

ఆధ్యాత్మికం: కర్కాటకంలో కుజ-గురు కలయిక: ఈ రాశుల వారికి తిరుగే లేదు.. ఊహించని విధంగా డబ్బు వర్షం !

వేద జ్యోతిష్యం ప్రకారం 2026 సెప్టెంబర్ 18న ఒక అరుదైన గ్రహ కూటమి ఏర్పడబోతోంది. ఆ రోజు సాయంత్రం 4:35 గంటలకు కుజుడు (అంగారకుడు) కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తాడు. అప్పటికే అక్కడ ఉన్న గురుడు (బృహస్పతి)తో కలిసి శక్తివంతమైన సంయోగాన్ని ఏర్పరుస్తాడు. ఈ అరుదైన కలయిక అక్టోబర్ 29న గురుడు సింహరాశిలోకి మారేంత వరకు ఉంటుంది.

ఈ రెండు గ్రహాల ప్రభావం వల్ల ముఖ్యంగా 4 రాశుల వారికి కెరీర్, ఆర్థికం, ఆస్తి వ్యవహారాల్లో అద్భుతమైన మార్పులు రాబోతున్నాయి. ఆ రాశుల వివరాలు ఇవే:

మేష రాశి: ఈ రాశి వారికి ఉద్యోగంలో శుభవార్తలు వినే అవకాశం ఉంది. వ్యాపారాలు విస్తరిస్తాయి. విదేశీ ప్రయాణాలు, కొత్త ప్రాజెక్టుల ద్వారా ఆర్థికంగా బాగా కలసివస్తుంది.

కర్కాటక రాశి: సొంత రాశిలోనే ఈ సంయోగం జరుగుతుండటంతో ఆర్థిక లాభాలు మెండుగా



ఉంటాయి. ఉద్యోగులకు ప్రమోషన్లు, హోదాలు లభిస్తాయి. వ్యాపారులకు పెద్ద కాంట్రాక్టులు లేదా లాభదాయకమైన డీల్స్ కుదురుతాయి. పెండింగ్‌లో ఉన్న ఆస్తి పనులు పూర్తవుతాయి.

కన్యా రాశి: కన్యా రాశి వారికి కూడా ఈ గ్రహాల మార్పు వృత్తి, రాబడి పరంగా ఎంతో అనుకూలిస్తుంది. దీర్ఘకాలికంగా ఉన్న ఆర్థిక సమస్యలు తీరి, నిలకడైన ఆదాయం సమకూరే అవకాశాలు ఉన్నాయి.

తులా రాశి: కెరీర్‌లో ఊహించని పురోగతి ఉంటుంది. మీ కష్టానికి తగ్గ గుర్తింపుతో పాటు జీతం పెంపు, పదోన్నతి లభించే ఛాన్స్ ఉంది. ఊహించని ధన లాభాలు, కొత్త పెట్టుబడుల ద్వారా ఆస్తిని పెంచుకుంటారు.

# కేర్‌బ్రిడ్జ్ గ్లోబల్ హెల్త్‌కేర్ పాత్‌వే ప్రోగ్రామ్ ప్రారంభం

సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభం

భారతీయ విద్యార్థులను అంతర్జాతీయ ఆరోగ్య రంగ అవకాశాలకు సిద్ధం చేయడమే లక్ష్యం

"ప్రతి యూనివర్సిటీకి ఈ అంతర్జాతీయ కెరీర్ పాత్‌వే అవసరం; అందుకే దీన్ని మేము ఒకే చోట రూపొందించి తీసుకొచ్చాం" --- కృష్ణ భార్గవ్, జజూఁ కో-ఫౌండర్, కేర్‌బ్రిడ్జ్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,ఆగస్టు 27, 2026: అంతర్జాతీయ స్థాయిలో ఆరోగ్య రంగంలో పెరుగుతున్న నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరాన్ని తీర్చే లక్ష్యంతో కేర్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ తన గ్లోబల్ హెల్త్‌కేర్ పాత్‌వే ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రారంభించింది. హైదరాబాద్‌లోని సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, సింగపూర్, గల్ఫ్ దేశాల్లో ఫిజియోథెరపిస్టులు, నర్సులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు, ఆడియాలజిస్టులు, రేడియాలజీ, ల్యాబొరేటరీ టెక్నాలజిస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ నిపుణులకు మంచి డిమాండ్ ఉందని కేర్‌బ్రిడ్జ్ తెలిపింది. భారత్‌లో యువ మానవ వనరులు, ఇంగ్లిష్ భాషా నైపుణ్యం పుష్కలంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ పొందిన ఆరోగ్య రంగ నిపుణుల అవసరం ఉందని సంస్థ పేర్కొంది.

ఈ అంతరాన్ని తగ్గించేందుకు డిగ్రీ విద్యతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన శిక్షణ, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్లు, భాషా శిక్షణ, లైసెన్సింగ్ పరీక్షల సన్నద్ధత, క్లినికల్ ప్లేస్‌మెంట్, ఉద్యోగ అవకాశాల కోసం మార్గదర్శకత్వాన్ని ఈ పాత్‌వే ద్వారా అందించనున్నారు.

NEETలో MBBS సీటు రాని దీఁఊజ విద్యార్థులకు సువర్ణావకాశాలు

ప్రతి సంవత్సరం లక్షలాది దీఁఊజ విద్యార్థులు చీజుఋుకు హాజరవుతున్నప్పటికీ, కొద్దిమందికి మాత్రమే వీదీదీూ సీట్లు లభిస్తున్నాయని కేర్‌బ్రిడ్జ్ తెలిపింది. అయితే వీదీదీూతో పాటు అంతర్జాతీయంగా మంచి ఉపాధి అవకాశాలు ఉన్న అనేక ఇతర లైసెన్స్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్లపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, నర్సింగ్, మెడికల్ ల్యాబొరేటరీ సైన్సెస్, రేడియాలజీ అండ్ ఇమేజింగ్ టెక్నాలజీ, అనస్థీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, స్పెషల్ ఎడ్యుకేషన్ వంటి కోర్సులను ఎంచుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్య రంగంలో అంతర్జాతీయ కెరీర్ అవకాశాలను పొందవచ్చని సంస్థ తెలిపింది.

కేర్‌బ్రిడ్జ్ పాత్‌వేలో అందించే ప్రధాన కోర్సులు:

BPT -- బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ: 5 సంవత్సరాలు (4 సంవత్సరాల అకడమిక్ విద్య ం 1 సంవత్సరం రొటేటరీ ఇంటర్న్‌షిప్)

BOT -- బ్యాచిలర్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపీ: 5 సంవత్సరాలు (4 సంవత్సరాల అకడమిక్ విద్య ం 1 సంవత్సరం రొటేటరీ ఇంటర్న్‌షిప్)

B.Sc Nursing: 4 సంవత్సరాలు

Special Education (ISITEP): 4 సంవత్సరాలు

BAOTT -- అనస్థీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ: 4 సంవత్సరాలు

BMLS -- మెడికల్ ల్యాబొరేటరీ సైన్సెస్: 4 సంవత్సరాలు

BMRIT -- మెడికల్ రేడియాలజీ అండ్ ఇమేజింగ్ టెక్నాలజీ: 4 సంవత్సరాలు

అంతర్జాతీయ సర్టిఫికేషన్లు, ప్రత్యేక శిక్షణ

ఈ పాత్‌వేలో భాగంగా ప్రతి కోర్సుకు వర్తించే విధంగా NCAHP, INC, RCI నిబంధనలకు అనుగుణంగా కాంపిటెన్సీ ఆధారిత కరిక్యులమ్‌ను బోధించనున్నారు. అధునాతన సిమ్యులేషన్, స్కిల్స్ ల్యాబొరేటరీల ద్వారా విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయనున్నారు.

అదనంగా OET, IELTS, జర్మన్ దీ1/దీ2 భాషా శిక్షణతో పాటు విద్యార్థి ఎంచుకున్న దేశానికి సంబంధించిన లైసెన్సింగ్ పరీక్షలకు మొదటి సంవత్సరం నుంచే సన్నద్ధత కల్పించనున్నారు.

విద్యార్థులకు పెయిడ్ క్లినికల్ ప్లేస్‌మెంట్, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన ఇండస్ట్రీ మరియు ప్రొఫెషనల్ సర్టిఫికేషన్లు, అలాగే భారత్‌లో లేదా విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం అర్హత కలిగిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సపోర్ట్ అందించనున్నారు.

విద్యార్థుల అంతర్జాతీయ కెరీర్ మార్గాలు ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్ పరీక్షలు, ఎంప్లాయర్ స్పాన్సర్‌షిప్ మరియు గుర్తింపు పొందిన వీసా మార్గాల ద్వారా చట్టబద్ధంగా ఉండేలా రూపొందించినట్లు కేర్‌బ్రిడ్జ్ తెలిపింది.

2026 విద్యా సంవత్సరానికి పరిమిత సీట్లతో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి.

అడ్మిషన్లు మరియు వివరాల కోసం:
24/7 హెల్ప్‌లైన్: 040 4530 7444
వెబ్‌సైట్: www.carebridge.education

## సికింద్రాబాద్ నుంచి పుణ్యక్షేత్రాల యాత్ర..

# IRCTC 4 రోజుల టూర్ ప్యాకేజీ

- సికింద్రాబాద్ నుంచి రైలు ప్రయాణం
- కాణిపాకం, శ్రీపురం, శ్రీకాళహస్తి, తిరుచానూరు దర్శనం
- 4 రోజుల ఆధ్యాత్మిక యాత్ర
- స్లీపర్ ప్యాకేజీ రూ.7,170 నుంచి
- 3AC ప్యాకేజీ రూ.8,370 నుంచి
- తిరుపతిలోఁూజ హోటల్ వసతి
- స్థానికంగాఁూజ షేర్డ్ వాహనం
- ఒక బ్రేక్‌ఫాస్ట్ ప్యాకేజీలో భాగం
- ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా
- ఆలయ దర్శన టికెట్లు ప్యాకేజీలో లేవు
- లంచ్, డిన్నర్ ఖర్చులు ప్రత్యేకం
- బుకింగ్ ముందు IRCTCలో ధరలు, సమయాలు నిర్ధారించుకోండి




ఆధ్యాత్మిక పర్యటనకు వెళ్లాలనుకునే భక్తులకు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (×=ఋజజ) ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందిస్తోంది. సికింద్రాబాద్ నుంచి రైలులో బయలుదేరి కాణిపాకం, వేలూరులోని శ్రీపురం గోల్డెన్ టెంపుల్, శ్రీకాళహస్తి, తిరుచానూరును సందర్శించేలా ఈ యాత్రను రూపొందించారు. ప్రయాణంతో పాటు హోటల్ వసతి, స్థానిక రవాణా వంటి సదుపాయాలు కూడా ప్యాకేజీలో ఉన్నాయి.

స్లీపర్ క్లాస్ ధరలు

స్టాండర్డ్ ప్యాకేజీలో స్లీపర్ క్లాస్ రైలు ప్రయాణం ఉంటుంది. 1 నుంచి 3 మంది ప్రయాణించే గ్రూప్‌లో ఇద్దరు ఒక గదిని పంచుకునే విధంగా ఒక్కొక్కరికి రూ.9,490, ముగ్గురు షేరింగ్‌లో రూ.7,170 చొప్పున చెల్లించాలి. 5 నుంచి 11 ఏళ్ల పిల్లలకు బెడ్‌తో రూ.4,860, బెడ్ లేకుండా రూ.4,370గా ధర ఉంది. 4 నుంచి 6 మంది గ్రూప్‌కు ట్విన్ షేరింగ్‌లో ఒక్కొక్కరికి రూ.7,560, ట్రిపుల్ షేరింగ్‌లో రూ.6,400గా ప్యాకేజీ ధర ఉంది. పిల్లలకు బెడ్‌తో రూ.4,860, బెడ్ లేకుండా రూ.4,370 చెల్లించాలి.

3ూజ కంఫర్ట్ ప్యాకేజీ

3ూజ రైలు ప్రయాణంతో కూడిన కంఫర్ట్ ప్యాకేజీలో 1 నుంచి 3 మంది గ్రూప్‌కు ట్విన్ షేరింగ్‌పై ఒక్కొక్కరికి రూ.11,460, ట్రిపుల్ షేరింగ్‌లో రూ.9,140గా ఉంది. 5 నుంచి 11 ఏళ్ల పిల్లలకు బెడ్‌తో రూ.6,830, బెడ్ లేకుండా రూ.6,340గా ధర నిర్ణయించారు. 4 నుంచి 6 మంది గ్రూప్‌కు ట్విన్ షేరింగ్‌లో ఒక్కొక్కరికి రూ.9,530, ట్రిపుల్ షేరింగ్‌లో రూ.8,370 చెల్లించాలి. పిల్లలకు బెడ్‌తో రూ.6,830, బెడ్ లేకుండా రూ.6,340గా ఉంది.

నాలుగు రోజుల యాత్ర ఎలా సాగుతుంది?

మొదటి రోజు

టూర్ మొదటి రోజు సాయంత్రం 6:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి రైలు నంబర్ 12764 ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుంది. రాత్రి 8:30 గంటలకు కాజీపేట చేరుకున్న తర్వాత రాత్రి ప్రయాణం కొనసాగుతుంది.

రెండో రోజు

ఉదయం 6:55 గంటలకు తిరుపతి చేరుకుంటారు. అక్కడి నుంచి టూర్ నిర్వాహకులు ప్రయాణికులను పికప్ చేసి హోటల్‌కు తీసుకెళ్తారు. ఫ్రెష్‌అప్ అనంతరం కాణిపాకానికి బయలుదేరుతారు. అక్కడ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత వేలూరుకు వెళ్తారు. అక్కడ శ్రీపురం గోల్డెన్ టెంపుల్ సందర్శిస్తారు. అనంతరం తిరుపతికి తిరిగి వచ్చి హోటల్‌లో బస చేస్తారు.

మూడో రోజు

ఉదయం హోటల్‌లో అల్పాహారం తీసుకున్న తర్వాత చెక్‌అవుట్ చేసి శ్రీకాళహస్తికి బయలుదేరుతారు. అక్కడ శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు. ఆ తర్వాత తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయాన్ని సందర్శిస్తారు. దర్శనాలు పూర్తయిన తర్వాత తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. సాయంత్రం 4:55 గంటలకు రైలు నంబర్ 12763 ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది.

నాలుగో రోజు

తిరుగు ప్రయాణంలో రైలు ఉదయం 6:15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. దీంతో నాలుగు రోజుల పుణ్యక్షేత్రాల యాత్ర పూర్తవుతుంది.

ప్యాకేజీలో ఏం ఉన్నాయి

స్టాండర్డ్ ప్యాకేజీలో స్లీపర్ క్లాస్ రైలు ప్రయాణం, కంఫర్ట్ ప్యాకేజీలో 3ూజ రైలు ప్రయాణం అందిస్తారు. తిరుపతిలోఁూజ హోటల్ వసతి, ఁూజ షేర్డ్ వాహనం ద్వారా స్థానిక రవాణా, పర్యటనలో పేర్కొన్న ప్రదేశాల సందర్శన, ఒక బ్రేక్‌ఫాస్ట్, ట్రావెల్ ఇన్సూరెన్స్, వర్తించే పన్నులు ప్యాకేజీలో భాగంగా ఉంటాయి.

వీటికి అదనంగా చెల్లించాలి

రైలులో తీసుకునే ఆహారం, లంచ్, డిన్నర్, అదనపు భోజనాలు ప్యాకేజీలో ఉండవు. ఆలయ దర్శన టికెట్లు, టూర్ గైడ్ సేవలు, వ్యక్తిగత ఖర్చులు, హోటల్ పోర్టేజ్, టిప్స్, మినరల్ వాటర్, టెలిఫోన్, లాండ్రీ వంటి ఖర్చులను ప్రయాణికులే భరించాలి. అలాగే కెమెరా ఛార్జీలు, ప్యాకేజీలో ప్రత్యేకంగా పేర్కొనని ఇతర ప్రవేశ రుసుములు కూడా ప్యాకేజీలో భాగం కావు. ముఖ్యంగా ఏ ఆలయ దర్శన టికెట్ కూడా ఈ ప్యాకేజీలో చేర్చలేదని ప్రయాణికులు గుర్తుంచుకోవాలి.

ప్రయాణికులు తెలుసుకోవాల్సిన విషయాలు

ప్రయాణ తేదీకి సుమారు నాలుగు రోజుల ముందు ఆన్‌లైన్ రైలు టికెట్లు జనరేట్ చేసి జారీ చేస్తారు. టికెట్లు సెంట్రలైజ్డ్ౢా=ూ ద్వారా కేటాయించబడటం వల్ల ప్రయాణికులు కోరుకున్న బెర్త్‌ను ఎంపిక చేసుకునే లేదా మార్చుకునే అవకాశం ఉండకపోవచ్చు. హోటల్ చెక్‌ఇన్ సాధారణంగా మధ్యాహ్నం 12 గంటలకు ఉంటుంది. అంతకంటే ముందుగా గది ఇవ్వడం హోటల్‌లో గదులు ఖాళీగా ఉన్నాయా లేదా అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

కాణిపాకం, శ్రీపురం, శ్రీకాళహస్తి, తిరుచానూరు వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఒకే ట్రిప్‌లో సందర్శించాలనుకునే వారికి ఈ ప్యాకేజీ ఉపయోగకరంగా ఉంటుంది. అయితే బుకింగ్ చేసే ముందు ప్రస్తుత ధరలు, రైలు సమయాలు, హోటల్ వివరాలు, ప్యాకేజీలోని సదుపాయాలు, ఆలయ దర్శన నిబంధనలను అధికారిక ×=ఋజజ వేదికలో మరోసారి నిర్ధారించుకోవడం మంచిది.2

## రాఖీ పండుగ 2026..
## ఈ వస్తువులను బహుమతిగా ఇవ్వకండి!



రాఖీ పండుగ సమీపిస్తోంది. తోబుట్టువుల మధ్య ప్రేమ, ఆప్యాయతకు ప్రతీకగా జరుపుకునే ఈ పండుగను ఈ ఏడాది ఆగస్టు 28న జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు ఇవ్వడం ఆనవాయితీ. అయితే వాస్తు, జ్యోతిష్య నమ్మకాల ప్రకారం కొన్ని వస్తువులను బహుమతిగా ఇవ్వడం మంచిది కాదని చెబుతారు.

**తోలు వస్తువులు**

తోలుతో తయారు చేసిన బూట్లు, చెప్పులు, బెల్టులు వంటి వస్తువులను రక్షా బంధన్ సందర్భంగా బహుమతిగా ఇవ్వకపోవడం మంచిదని వాస్తు నమ్మకాలు చెబుతున్నాయి. వీటిని బహుమతిగా ఇస్తే తోబుట్టువుల మధ్య మనస్పర్థలు వచ్చే అవకాశం ఉందని నమ్ముతారు.

**గడియారం, చేతి రుమాలు**

గడియారాన్ని సమయం, అదృష్టానికి ప్రతీకగా భావిస్తారు. అందుకే గడియారాన్ని బహుమతిగా ఇవ్వడం ద్వారా తమ మంచి సమయం లేదా అదృష్టం ఇతరులకు వెళ్లిపోతుందని కొందరు నమ్ముతారు. అలాగే చేతి రుమాలును కన్నీళ్లు, బాధకు సూచనగా భావిస్తారు. అందువల్ల రక్షా బంధన్ రోజున వీటిని బహుమతిగా ఇవ్వకపోవడం మంచిదని చెబుతారు.


**నల్లటి వస్తువులు**

నల్లని దుస్తులు లేదా నల్లని వస్తువులను కూడా రక్షా బంధన్ వంటి శుభ సందర్భంలో బహుమతిగా ఇవ్వకపోవడం మంచిదని కొందరు నమ్ముతారు.

**ఖాళీ పర్సు లేదా వాలెట్**

డబ్బు లేకుండా ఖాళీ పర్సు లేదా వాలెట్‌ను బహుమతిగా ఇవ్వడం ఆర్థిక నష్టానికి సూచనగా భావిస్తారు. పర్సును బహుమతిగా ఇవ్వాలనుకుంటే అందులో కొంత డబ్బు లేదా నాణెం పెట్టి ఇవ్వడం మంచిదని చెబుతారు.

# నేర్చుకున్న బడిలోనే బోధన



గజ్వేల్(మెదక్): ఒకప్పుడు ఆ తరగతి గదిలో బెంచ్‌పై కూర్చుని పాఠాలు విన్న అతను, నేడు అక్కడి బ్లాక్‌బోర్డ్ ముందు నిలబడి భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాడు. తాను అక్షరాలు నేర్చుకున్న బడికే తిరిగి వచ్చి, బోధనామృతాన్ని అందిస్తున్న ఆ ఉపాధ్యాయుడి ప్రయాణం ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన వేముల మోహన్‌రావు 1991-92 విద్యా సంవత్సరంలో కొడకండ్ల ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నారు. పాఠశాల రోజుల్లో ఎదురైన కష్టాలను, అడ్డంకులను దాటి క్రమశిక్షణతో చదివి 1998లో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఆ తర్వాత 2009 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లిష్)గా ఉద్యోగోన్నతి పొందారు.

ఎఎ1.3.యజూస్త్రసొంత పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్‌గా..

వివిధ ప్రాంతాల్లో ఉపాధ్యాయుడిగా సేవలు అందించిన వేముల మోహన్‌రావు, 2018 జూలై 9న తాను చదువుకున్న కొడకండ్ల ఉన్నత పాఠశాలలోనే స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ టీచర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎనిమిదేళ్లుగా ఇక్కడే విధులను నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆంగ్ల బోధన చేయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. ఒకప్పుడు తాను విద్యార్థిగా ఉండి జ్ఞానాన్ని పొందిన తరగతి గదుల్లోనే నేడు ఉపాధ్యాయుడిగా నిలబడి పాఠాలు చెప్పడం ఒక మధురానుభూతిని ఇస్తోందని ఆయన ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా..

పిల్లలకు ఆంగ్లాన్ని సులువుగా అర్థమయ్యే రీతిలో బోధించేందుకు మోహన్‌రావు నిరంతర విద్యార్థిలా కొత్త విషయాలను నేర్చుకుంటున్నారు. తనను తీర్చిదిద్దిన గురువుల ఆశీస్సులు అందుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. కష్టాలను పాఠాలుగా మారుస్తూ చదివిన పాఠశాల రుణం తీర్చుకుంటున్న ఆయన సేవలను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఎంతగానో అభినందిస్తున్నారు.

పాఠశాలకు పీఎం శ్రీ హోదా తీసుకురావడంలో మోహన్‌రావు తనవంతు సహకారాన్ని అందించారు. కొడకండ్ల ఉన్నత పాఠశాల తొలి దశలోనే పీఎంశ్రీ పాఠశాలగా ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. చదివిన పాఠశాలకే ఉపాధ్యాయుడిగా వచ్చి సేవ చేయడం, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం తనకు ఎంతో తృప్తిని

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం



# సినీ పరిశ్రమలో చెరగని ముద్ర జానకి






**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27:**
సినీ పరిశ్రమలో చెరగని ముద్ర జానకి అని తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డిఅన్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయనీ ఎస్. జానకి నివాళిగా ఆనంద భైరవి సాంస్కృతిక, సాంఘిక సంస్థ ఆధ్వర్యంలో 'స్వర నివాళి' కార్యక్రమంచిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని జానకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జానకి భౌతికంగా లేకపోయినా పాట రూపంలో చిరస్థాయిగా ప్రజల హృదయాలలో నిలిచిపోయారని తెలిపారు. కార్యక్రమంలో తిరుమల బ్యాంకు చైర్మన్ వంగనూరి చంద్రశేఖర్, ఎం.ఎన్. ఆదిత్య, కోనేరు రంగారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సినీ నేపద్య నాయకులు మాళవిక పంతుల, సందీప్ లను ఘనంగా సన్మానించారు. సభకు ముందు ప్రముఖ అంతర్జాతీయ గాయని శారదా సాయి నిర్వహణలో గాయని గాయకులు ఆలపించిన సినీ గీతాలు .

# తెలుగు భాషా ఉద్యమ పితామహుడు
# గిడుగు రామమూర్తి

"తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఐఏఎస్ అధికారి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి






**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :**
వ్యవహారిక భాషను వ్యతిరేకించిన వాళ్లను ఆయన వ్యతిరేకిస్తూ.. ఉద్యమాన్ని నడిపిన తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఐఏఎస్ అధికారి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. ఎందరో మహానుభావుల మధుర స్మృతులలో భాగంగా గిడుగు వెంకట రామమూర్తి యాదిలో సభ
శ్రీ త్యాగరాయ గానసభ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదిక లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి తో కలిసి
గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పట్లో చదువు సాహిత్యం కేవలం పండితులకు మాత్రమే అర్థమయ్యే కఠినమైన 'గ్రాంథిక భాష'లో ఉండేదని సామాన్య ప్రజలకు కూడా విద్య, సాహిత్యం సులభంగా అర్థం కావాలనే ఉద్దేశంతో ఆయన వ్యావహారిక భాషా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గురజాడ అప్పారావు వంటి ప్రముఖుల సహకారంతో ప్రజల మాట్లాడే భాషనే గ్రంథ రచనకు, బోధనకు అనువుగా మార్చడానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. శ్రీ త్యాగరాయ
గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డా. బ్రాహ్మణపల్లి జయరాములు, సిని దర్శకులు, గోసంరక్షకులు గోపాలకృష్ణ, సంఘసేవకులు చింతకింది విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించి జవహర్ సినీ సంగీత విభావరి






**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :**
జవహర్ సినీ గాన లహరి - సీజన్ 16" సంగీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో కళా లలిత కళా వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగాతెలంగాణ సిటీ సివిల్ కోర్ట్ సూపరింటెండెంట్ అంజనీ దేవి, 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా' చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు, నిర్వాహకులు జవహర్ బాబు డోల నిర్వహణలో గాయనీ , గాయకులను అలపించిన సినీ గీతాలు అలరించాయి.

# 29న సమ్మోహన కృష్ణ కూచిపూడి రంగప్రవేశం




**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :**
కళా తపస్విని డా. కిరణ్మయి బొనాల శిష్యురాలైన సమ్మోహన కృష్ణ రంగప్రవేశం 'సమ్మోహన కృష్ణ షాద్ తరంగిణి' పేరిట ఈ నెల 29తేదీనసమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ విద్యా భవన్ లో నిర్వహిస్తున్నట్లు డా. బోనాల కిరణ్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమ్మోహన కృష్ణ గొప్ప కళా వారసత్వాన్ని కొనసాగిస్తున్న ప్రముఖ నాట్య గురువు పద్మ కళ్యాణ్ మనవరాలు మూడవ తరానికి చెందిన యువ ప్రతిభావంతురాలైన కళాకారిణి అని తెలిపారు. . లయోలా అకాడమీలో

**బిబిఏ రెండవ సంవత్సరం చదువుతూ..**
విద్య, భరత నాట్యంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఆమె భరతనాట్యంలో బ్యాచిలర్ డిగ్రీ మొదటి సంవత్సరంలో విజయవంతంగా పూర్తి చేసిందని వివరించారు. సమ్మోహన కృష్ణ సంగీతంలో కూడా విజయవంతంగా కొన్ని కోర్సులు పూర్తి చేసి, ప్రస్తుతం గురువుల (రాధా కృష్ణ) మార్గదర్శకత్వంలో సంగీతంలో బ్యాచిలర్ డిగ్రీ అభ్యసిస్తున్నట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఆమె ప్రదర్శనలు ఇచ్చి అరంగేట్రం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుతో పాటు ప్రముఖ సినీ టీవీ నటులుసి.వి.ఎల్. నరసింహ రావుయక్షగాన కంఠీరవ గురు డా. పసుమర్తి శేషు బాబు, గ్లోబ్ ఇంటర్నేషనల్ ఈవెంట్స్ డైరెక్టర్ లయన్ డా. సత్యనారాయణ సంఘిశెట్టి పాల్గొంటారని తెలిపారు.

# గ్రాండ్ మ్యూజికల్ ఈవెంట్






**హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 27:**
ప్రదీప్ చంద్రా ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'గ్రాండ్ మ్యూజికల్ పేరిట మధురమైన పాత, కొత్త పాటల 4సినీ సంగీత విభావరి
హైదరాబాద్ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా వెంకట దీక్షితులు కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుర గళ గాన ప్రవీణ' వి. ప్రదీప్ చంద్ర నిర్వహణలో ప్రముఖ గాయకులు జ్యోత్స్న, ఇ. శ్రీరాణి, ఆద్య వేంపటి వెంకటేశ్వర్లు, పి.ఎల్.ఎన్. ఆచార్యులు కమలే దేశాయ్ ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# ఫ్రైడ్ ఆఫ్ ఇండియా'అవార్డును అందుకున్న రవిమన్యు

**హైదరాబాద్, నాంపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**




80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించిన "మేరా భారత్ మహాన్ డాన్స్ ఫెస్ట్" కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకుడు, చిత్రకారుడు జిహెచ్ఎంసి రిటైర్డ్ ఏసిపి రవిమన్యుకు ఫ్రైడ్ ఆఫ్ ఇండియా'అవార్డును హార్టికల్చర్. అసిస్టెంట్ డైరెక్టర్ డి. చక్రపాణి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వవివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి అవార్డులను ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. రవిమన్యు గాయకునిగా, చిత్రకారునిగా ఆయన అందిస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

# జనప్రియ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి






**హైదారాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :**
జ్ఞానపీఠ పురస్కార గ్రహీత స్వర్గీయ డా. సి.నారాయణరెడ్డి స్వర్గీయ ఎస్.జానకి, స్వర్గీయ జమునా రాణి యాదిలో స్వర నివాళి లో భాగంగా జనప్రియ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 'మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు' పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు.
సంస్థ అధ్యక్షురాలు , గాయనీ అమంత నిర్వహణలో గాయనీ గాయకులు మధుర గాయకులు ఎం.కృష్ణమూర్తి, వి.వి.లక్ష్మి, జి.హరిచందన, నాగజ్యోతి, ఎం.అనిరుధ్ , డిఎస్ఎన్.మూర్తి, శేఖరుడు పిసపాటి , శేఖర్ ఆలోచించిన సినీ గీతాలు అలరించాయి.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136